Truth of News


RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

## స్వామి వివేకానంద



ఏ వ్యక్తి అయినా, ఏ దేశమైనా ఉన్నత స్థితికి చేరుకోవాలంటే మూడు లక్షణాలు అవసరం. అవి:

1. మంచితనానికి ఉన్న శక్తి పట్ల అఖండ విశ్వాసం.
2. అసూయ, అనుమానం లేకుండా ఉండడం.
3. మంచిగా ఉండాలనుకునే వారికీ, మంచి చేయదలచుకునే వారికి తోడ్పడటం.

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 264 | ఆదివారం 15 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# గాజాలో కొనసాగుతున్న మారణహోమం

## - ఇజ్రాయిల్ దాడిలో మరో ఏడుగురు మృతి



**గాజా - సూర్య వాస్తవం:**

గాజాలో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో మరో ఏడుగురు మరణించారు. గత మూడు రోజుల్లో ఇజ్రాయిల్ ఈ ఘాతుకానికి పాల్పడింది. శనివారం ఉదయం ఖాన్ యూనిస్‌లోని ఒక పోలీసు పోస్ట్‌పై ఇజ్రాయిల్ దళాలు దాడి చేశాయి. ఈ దాడిలో పాలస్తీనాకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. గురువారం ఇద్దరిని, శుక్రవారం మరో ముగ్గురిని ఇజ్రాయిల్ దళాలు

- మిగతా 2లో..


# ఎల్పీజీ ట్యాంకర్లకు గ్రీన్‌సిగ్నల్

## - భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకుంటాం : ఇరాన్

**టెహ్రాన్ - సూర్య వాస్తవం:**

దేశవ్యాప్తంగా గ్యాస్ సంక్షోభం ముంచు కొస్తున్న సమయంలో ఇరాన్‌తో ఒప్పందం కుదిరింది. దీంతో హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించేందుకు భారత్‌కు చెందిన రెండు ఎల్పిజి (వంట గ్యాస్) ట్యాంకర్లను ఇరాన్ అనుమతించింది. భారత పతాకం ఉన్న శివాలిక్, నందాదేవి అనే రెండు ఇంధన నౌకలు శనివారం హర్మూజ్ జలసంధిని దాటాయి. జలసంధిలో భారత్ జెండాలున్న 28 నౌకలు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. శివాలిక్ నౌకలో

- మిగతా 2లో..




# దేశ ప్రజలను మోసం చేస్తున్న మోడీ

## - ట్రంప్‌నకు లొంగిపోవడం సరికాదు
## - సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్‌ధావలే
## - ఉత్సాహంగా సీపీఐ(ఎం) "జన్ ఆక్రోశ్ జాతాలు"

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు మోడీ లొంగిపోవడం సరికాదనీ, ఈ విధానంతో దేశ ప్రజలను ఆయన మోసం చేస్తున్నారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్‌ధావలే విమర్శించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జన్ ఆక్రోశ జాతాలు" ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాయి. ఈ సందర్భంగా బీహార్‌లోని దర్భంగా జిల్లాలో కొనసాగుతున్న జాతాలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే

- మిగతా 2లో..



# ప్రజాభవన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు

## భట్టి కుమారుడికి వివాహ శుభాకాంక్షలు



**హైదరాబాద్- సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు విచ్చేసి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య దంపతులను ఆశీర్వదించారు. ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు భట్టి దంపతులు పుష్ప గుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన బాబు, వారి భవిష్యత్ సుఖ సంతోషాలతో సాగాలని ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకకు రావాలని భట్టి స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి బాబును ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అయితే అప్పట్లో బిజీ షెడ్యూల్ కారణంగా హాజరుకాలేకపోయారు. ఈ క్రమంలోనే శనివారం ప్రత్యేకంగా ప్రజాభవన్‌కు విచ్చేసి నూతన దంపతులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు డి. శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

- మిగతా 2లో..



## నేపాల్‌లో రోడ్డు ప్రమాదం..

### - ఏడుగురు భారత యాత్రికుల మృతి

2

# మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం...

## ప్రజల కోసం ఎక్కడికైనా వస్తా: పవన్ కల్యాణ్

**పాడేరు - సూర్య వాస్తవం:**

తమది 'పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం' అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం నందిగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో 'మాట-మంతి' కార్యక్రమం నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే మీ గడప వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా పాలనను ప్రక్షాళన చేశాం. మీరు కష్టాలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాకముందే వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని భరోసా ఇచ్చారు.





గత ప్రభుత్వం నిధులు మళ్లించడం వల్లే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. "జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఏజెన్సీ గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాం. గిరి శిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న డోలీ కష్టాలు ఇక కనిపించకూడదన్నదే మా లక్ష్యం" అని వివరించారు. కేవలం 40 గడపలున్న నందిగరువు గ్రామానికి రూ.2 కోట్లతో రోడ్డు నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. జనసేన పార్టీ ఆవిర్భావ

- మిగతా 2లో..



# 'ఉపాధి' నిర్వీర్యంతో పేదలకు నష్టం

## - పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల

**నక్కపల్లి - సూర్య వాస్తవం:**

నాడు యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నేడు కేంద్రంలోని మోడీ సర్కారు నిర్వీర్యం చేస్తూ పేదల పొట్టకొట్టేందుకు చూస్తోందని పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లాలో శనివారం ఆమె పర్యటించారు. తొలుత నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం సమీపాన ఉన్న చెరువు వద్ద పనిచేస్తోన్న ఉపాధి కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి కొత్త నిబంధనలు పెట్టి ఇబ్బందులు తెస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రం రూ.12 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, మోడీ ప్రభుత్వం తెచ్చిన విబి-గ్రామ్‌జితో రాష్ట్రం మీద రూ.5 వేల కోట్ల భారం పడుతుందని తెలిపారు. 125 రోజుల పని కల్పన పచ్చి మోసమని విమర్శించారు.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఎల్పీజీ ట్యాంకర్లకు గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

నలభై వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉంది. నందాదేవిలో కూడా భారీ పరిమాణంలో గ్యాస్ ఉన్నట్లు తెలుస్తుంది.

**భారత్ మా మిత్రదేశం : ఇరాన్ రాయబారి**

వ్యూహాత్మక హోర్ముజ్ జలమార్గం ద్వారా భారత నౌకలు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటామని మన దేశంలో ఇరాన్ రాయబారిగా పనిచేస్తున్న మహమ్మద్ ఫతాలీ చెప్పారు. భారత్, ఇరాన్‌లు మిత్రదేశాలని ఆయన తెలిపారు. భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. తమ షరతులకు అంగీకరిస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని స్పష్టం చేశారు. 'యుద్ధాన్ని అమెరికా మొదలు పెట్టింది. కానీ దానిని ఆపలేదు' అని వ్యాఖ్యానించారు. ఓ పశ్చిమాసియా దేశంలోని అమెరికా స్థావరం నుంచే ఇరాన్ పాఠశాలపై దాడి జరిగిందని చెబుతూ పొరుగు దేశాలపై తాము జరుపుతున్న దాడులను సమర్థించారు. 'మా చిన్నారులను చంపుతుంటే మౌనంగా ఎలా చూస్తూ కూర్చోగలం?' అని ప్రశ్నించారు.

**ఖర్గ్ ఇంధన ప్రదేశాలు సేఫ్ : ఇరాన్**

అమెరికా దాడుల తర్వాత ఖర్గ్‌లో ముడి చమురు ఎగుమతి–దిగుమతి కార్యకలాపాలు, దీవిలో ఉన్న కంపెనీల కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఇరాన్‌లోని బుషెహర్ రాష్ట్ర డిప్యూటీ గవర్నర్ ఎహ్సాన్ జహానియాన్ తెలిపారు. రోజువారీ కార్యకలాపాలన్నీ సజావుగానే సాగుతున్నాయని, అమెరికా దాడులలో ఎవరూ మరణించలేదని ఆయన చెప్పారు.

**ఇరాన్‌లో మ్యూజియంలు , చారిత్రక ప్రదేశాలు ధ్వంసం**

యుద్ధం 15వ రోజుకు చేరుకోవడంతో, ఇరాన్‌లో 56 మ్యూజియంలు, అనేక చారిత్రక ప్రదేశాలు దెబ్బతిన్నాయని ఇరాన్ సాంస్కృతిక వారసత్వ, పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. టెహ్రాన్‌లోని యునెస్కో గుర్తింపు పొందిన గోలెస్తాన్ ప్యాలెస్ కూడా దెబ్బతిందని ఇరాన్ అధికారులు తెలిపారు.

# దేశ ప్రజలను మోసం చేస్తున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం తన విధానాలతో దేశాన్ని, ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. ఈ జాతా బీహార్‌లో ఐదు గ్రూపులుగా కొనసాగుతోంది.రాజస్థాన్‌లో జరిగిన జాతాలో రైతులు, కార్మికుల భారీగా పాల్గొన్నారు. ఉదయపూర్ జిల్లాలోని కోట్రా తాలూకాలో నాలుగు సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బృందాకరత్, తదితరులు హాజరయ్యారు. జాతాకు ప్రజలు తమ సమస్యలను వివరించారు. సమావేశం అనంతరం రాత్రి 'జై భీమ్' చిత్రాన్ని ప్రదర్శించారు.

# గాజాలో కొనసాగుతున్న మారణహోమం

(మొదటి పేజీ తరువాయి)

హత్య చేశాయని గాజా వర్గాలు తెలిపాయి. కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత కూడా ఇజ్రాయిల్ దళాలు దాడులు చేస్తూనే ఉండటంతో గత ఆరు నెలల్లో 658 మంది మరణించారు. వేలాదిమంది తీవ్రంగా గాయపడ్డారు.

**గాజాలో ఇసుక తుపాను**

గాజాలో ఇసుక తుపాను వీచడంతో శిథిలావస్థలో ఉన్న గుడారాల్లో నివసిస్తున్న కుటుంబాలు నానా అవస్థలు పడ్డాయి. చెల్లా చెదురుగా పడిపోయిన వస్తువులన్నింటినీ తిరిగి తమ గుడారానికి చేర్చుకుంటూ పెద్దలు, పిల్లలు కనిపించారు. రఫా సరిహద్దును ఇజ్రాయిల్ మూసివేయడంతో సహాయం అందక ఆకలితో గాజా వాసులు అలమటిస్తున్నారు. ఇజ్రాయిల్ దాడుల్లో తీవ్రంగా గాయపడిన వేలాదిమంది విదేశాలకు చికిత్స కోసం వెళ్లేందుకు ఎదురుచూస్తున్నారు. వారిలో పిల్లలే అత్యధికం.

# మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం...

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవాన్ని లక్షలాది మంది మధ్య కాకుండా, 70 ఏళ్లుగా రోడ్డుకు నోచుకోని మారుమూల గిరిజన గ్రామంలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పవన్ అన్నారు. "ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థులు గెలవకపోయినా మేము ఎక్కడా వివక్ష చూపించం. మీరు ఓట్లు వేశారా లేదా అని చూడకుండా, మీరు బాగుండాలనే పనిచేస్తాం. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఇలాంటి ప్రాంతాలకు రావడానికి నాయకులు భయపడతారేమో కానీ, ప్రజల కోసం పనిచేసే నాకు ఎలాంటి భయాలు లేవు" అని స్పష్టం చేశారు. 'మాట–మంతి'లో భాగంగా గ్రామస్థులు ప్రస్తావించిన పలు సమస్యలకు పవన్ కల్యాణ్ అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. ఓనూరు పాఠశాల మరమ్మతులు, కొత్తపాలెం గ్రామానికి 1.6 కి.మీ. రోడ్డు మంజూరు, అసంపూర్తిగా ఉన్న పాఠశాల, అంగన్‌వాడీ భవనాల పూర్తికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# 'ఉపాధి' నిర్వీర్యంతో పేదలకు నష్టం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో జాబ్ కార్డులను భారీగా తొలగించారని, ఉపాధి హామీపై మోడీ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే జాబ్ కార్డులు ఎందుకు తొలగిస్తోందని ప్రశ్నించారు. ఉపాధి వేతనదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో షర్మిల తన యాత్రను కొనసాగించారు. గాంధీని చంపిన గాడ్సేకు, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిన మోడీకి తేడా లేదని విమర్శించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు జెడి.శీలం తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యం విధానాలదా.. అధికారులదా..!

**అమరావతి – సూర్య వాస్తవం:**



న్యాయ, శాసన, కార్యనిర్వాహక, మీడియా వ్యవస్థలు రాజ్యాంగం నిర్దేశించిన వాటి పరిధుల్లో పని చేసినప్పుడే మన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ప్రస్తుత చర్చ కార్యనిర్వాహక వ్యవస్థ పైన. విధాన, రాజకీయ పరమైన నిర్ణయాలను ప్రభుత్వం (కేబినెట్) చేస్తుంది. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం అమలు పరుస్తుంది. నాల్గవసారి ముఖ్యమంత్రి పదవి నిర్వహిస్తున్న చంద్రబాబుకు ఈ విషయాలు తెలియనివి కాదు. ప్రభుత్వపరంగా విధాన నిర్ణయాలు చేయాల్సినది సిఎం, మంత్రి మండలి కాగా, ఈ అసలు సత్యాన్ని పక్కకునెట్టి విజయాల క్రెడిట్‌ను సిఎం, మంత్రులు అట్టేపెట్టుకొని, వైఫల్యాలకు అధికారులను బాధ్యులను చేయడం పాలకులకు అలవాటై పోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక బుధ, గురువారాల్లో నిర్వహించిన 6వ కలెక్టర్ల సదస్సులోనూ సిఎం ఆ 'అలవాటు'ను కొనసాగించారు. ప్రతిష్టాత్మక పోలవరం జాతీయ ప్రాజెక్టునే తీసుకుందాం. 2027 గోదావరి పుష్కరాలలోపు ప్రాజెక్టును పూర్తి చేయాలని టార్గెట్ పెట్టిన సిఎం, నిర్వాసితుల సహాయ, పునరావాసంపై ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు, నిధుల విడుదల గురించి స్పష్టత ఇవ్వలేదు. నిర్వాసితులకు గత వైసిపి ప్రభుత్వం రూ.పది లక్షల పరిహారం ఇస్తామని ఇవ్వలేదు. కూటమి సర్కారు దశాబ్దకాలం క్రితం నిర్ణయించిన రూ.ఆరున్నర లక్షలకు తగ్గించి, అదీ ఇవ్వలేదు. ప్రాజెక్టు పూర్తయ్యేరోజుకు మేజర్లయిన నిర్వాసితులందరినీ కుటుంబాలుగా గుర్తించి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌పై నోరు మెదపరు. పునరావాస కాలనీలపై మాట్లాడరు. కేంద్రం నుంచి రావాల్సి నిధుల గురించి మౌనం దాలుస్తారు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు. ఇవేమీ చేయకుండా నిర్వాసితులను ఉన్నపళాన తరలిస్తామంటే ఊరు కుంటారా? ఎదురుతిరుగుతారు. నిర్వాసితుల ఆగ్రహాన్ని నేరుగా చవిచూడాల్సింది అధికారులు. ప్రభుత్వం తన పని తాను చేయకుండా అధికారులకు లక్ష్యాలు నిర్దేశించడం పొలిటికల్ గవర్నెన్స్ ఎలా అవుతుంది?

**బలవంతంగా లాక్కోమంటారా?**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ పని, వాటిని క్షేత్రస్థాయిలో గ్రౌండ్ చేయడం కలెక్టర్ల విధి అంటున్నారు ముఖ్యమంత్రి. పరిశ్రమలు పెట్టాలంటే భూములు కావాలి. భూములు కోల్పోయే రైతులు వ్యతిరేకిస్తారు. చట్ట ప్రకారం, సహజ న్యాయ సూత్రాలకనుగుణంగా, న్యాయసమ్మతమైన పరిహారం డిమాండ్ చేస్తారు. వారిని సంతృప్తి పరిచే బాధ్యత ప్రభుత్వానిది. ఆ పని చేయకుండా బలవంతంగా భూములను గుంజుకోవడం అధికారులకు సాధ్యమా? భూసమస్యలపైనే అత్యధిక ఫిర్యాదులొస్తున్నాయం టారు. చుక్కల భూములు, అసైన్డ్, నిషేధిత జాబితా 22 (ఎ)లో చేర్చినవి లక్షల ఎకరాలుంటాయి. సమస్యను ప్రభుత్వ స్థాయిలోనే పరిష్కరించాలి. కానీ పరిశ్రమలకు ఎపిఐఐసి కేటాయించిన 41 వేల ఎకరాలను 22(ఎ) నుంచి తొలగిస్తూ కేబినెట్‌లో తీర్మానం చేశారు. పారిశ్రామిక వేత్తలకు రుణాలు ఇప్పించేందుకే ఈ పని చేశామన్నారు. మరి సామాన్యుల పరిస్థితి అంతేనా? రైతులు పంటలేసుకోడానికి క్రాప్ లోన్లు సైతం రాక ఇబ్బందులు పడాల్సిందేనా? వారి భూములను 22(ఎ) నుంచి తొలగించే బాధ్యత ప్రభుత్వానికి లేదా? 2047 నాటికి ప్రతి వెయ్యి మందికీ ఒక స్టార్టప్ లక్ష్యాన్ని కలెక్టర్ల ముందుంచారు ముఖ్యమంత్రి. ఎస్‌సి, ఎస్‌టి ఎంఎస్‌ఎంఇలు తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సాహకాల బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కారు. వారి కోర్కెను తీర్చాల్సింది ప్రభుత్వం. ఆ పని చేకుండా స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఇలు, ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్త తయారీ మాటలు నమ్మేదెలా?

**చట్టం చేయకుండా...**

కౌలు రైతుల రుణాలకు అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. కౌలు రైతుల గుర్తింపునకు అడ్డంకి 2019– సిసిఆర్‌సి చట్టం. ఆ చట్టాన్ని మార్చి కొత్త చట్టం తెస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. చట్టం చేయాల్సింది ప్రభుత్వం.
ఆ పని చేయకుండా అడ్డంకులు తొలగించమని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయడమేంటి? గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు అటవీశాఖ అడ్డుతగులుతోందని కలెక్టర్లు ఫిర్యాదు చేయగా, మీకు మర్యాదగా చెపితే అర్థం కాదా అని ఆగ్రహం చెందారు. చట్టాలు, నిబంధనలు అంగీకరించట్లేదని, వాటిని సవరించాలని అధికారులు మొత్తుకున్నా పట్టించుకోలేదు. రాజమండ్రిలో కల్తీ పాలు, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాదం, శ్రీకాకుళంలో డయేరియా వంటి ఘటనలకు కారణం అధికారుల తనిఖీలు లేకపోవడమేనన్నారు. తనిఖీలకు తగిన సిబ్బందిని, నిధులను సమకూర్చి పర్యవేక్షించాల్సింది ప్రభుత్వం కాదా? పారిశుధ్యం బాధ్యత ప్రభుత్వానిదేగా? స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా పారిశుద్ధ్య నిర్వహణ, వేస్ట్ మేనేజ్‌మెంట్, దోమల నివారణ ఎలా? ఆర్ అండ్ బి, హెల్త్, పట్టణాభివృద్ధి శాఖల్లో సిబ్బంది కొరత ఉందంటున్నారే, రిక్రూట్‌మెంట్ చేయాల్సింది ప్రభుత్వమేగా? చివరికి పోలీస్‌శాఖలో నియామకాలు చేపట్టకుండా రోడ్డు ప్రమాదాలు, నేరాల కట్టడికి ఉన్న సిబ్బంది రేషనలైజేషన్‌కు సూచించారు. 'యుద్ధం' సమయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంపై ప్రభావంపై చర్చించింది చాలా తక్కువ. గ్యాస్ సమస్యపై కేబినెట్ సబ్‌కమిటీకే పరిమితమయ్యారు. రైతుల పంటలు, ధరలు, ఎగుమతుల ఊసే లేదు.

**కమ్యూనిస్టులపై అభాండాలు**

అంతేగాక కమ్యూనిస్టులపై అభాండాలు కూడా. కార్పొరేట్ల కోసం భూములు కోల్పోతున్న బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వమనడం కమ్యూనిస్టులు చేసిన తప్పు! పర్యావరణానికి హాని చేసే కాలుష్య కారక ప్రాజెక్టులు వద్దనడం నేరం!! కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు, భద్రత కల్పించమనడం పాపం!!! పెట్టుబడుల రంధిలో నిర్వాసితులను, కార్మికులను, ప్రజలను విస్మరించొద్దని బాధ్యత గుర్తు చేయబోతే ప్రజాస్వామ్య ప్రభుత్వానికి గిట్టకపోవడం, రాజకీయ శక్తులను నిర్వీర్యం చేయమని అధికారులను ఆదేశించడం అప్రజాస్వామికం

## నేపాల్‌లో రోడ్డు ప్రమాదం..

# ఏడుగురు భారత యాత్రికుల మృతి

**హైదరాబాద్ – సూర్య వాస్తవం:**

నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మనకమాన ఆలయాన్ని దర్శించుకుని తిరిగి వస్తున్న భారత యాత్రికుల బస్సు లోయలో పడిపోవడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన గోర్ఖా జిల్లాలో శనివారం సాయంత్రం జరిగింది.

గోర్ఖా జిల్లాలోని షాహిద్ లఖన్ రూరల్ మున్సిపాలిటీ పరిధిలోని కాంతార్ ప్రాంతంలో బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయిందని జిల్లా పోలీస్ అధికారి, డీఎస్పీ రాజ్ కుమార్ శ్రేష్ఠ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో డజనుకు పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భరత్‌పూర్‌లోని చిత్వాన్ మెడికల్ కాలేజీకి తరలించినట్లు ఆయన చెప్పారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. మనకమాన ఆలయం నుంచి తనాహు జిల్లాలోని అన్‌బుఖైరేని వైపు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని గోర్ఖా చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ తులసి బహదూర్ శ్రేష్ఠ తెలిపారు. నిటారుగా ఉన్న రహదారిపై ఎలక్ట్రిక్ మైక్రోబస్సు అదుపు కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. నేపాల్‌లో ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. 2024 ఆగస్టులో ఇదే ప్రాంతంలో జరిగిన మరో బస్సు ప్రమాదంలో 27 మంది భారత యాత్రికులు మరణించిన విషయం తెలిసిందే.

# 16న ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం:**

దేశంలోని అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలతో సహా కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో త్వరలోనే అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహించేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను సోమవారం ఈసీ ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తైంది. బెంగాల్ మినహా మిగిలిన రాష్ట్రాల్లో తుది ఓటర్ల జాబితాల కూడా విడుదలైంది.నేడో, రేపో బెంగాల్ ఓటర్ల తుది జాబితా కూడా విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లపై ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇతర అధికారులు పర్యటించారు. ఈ దఫా పశ్చిమబెంగాల్ ఎన్నికలకు సంబంధించి మరిన్ని చర్యలు తీసుకోబోతున్న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు.




అయితే 2021లో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 294 నియోజకవర్గాలకు గాను 160 మంది సాధారణ పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించగా ఆ సంఖ్యను ఈ సారి పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న మొత్తం 294 నియోజకవర్గాలకు నియోజకవర్గానికి ఒక సాధారణ పరిశీలకుడిని నియమిస్తున్నట్టు సమాచారం. అలాగే మరింత మంది పోలీసు వ్యయ పరిశీలకులను నియమించనున్న కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అయితే ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసే ముందు స్థానిక పండుగల్ని పరిగణనలోకి తీసుకోవాలని పలు రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాయి

# సంపాదకీయం

## ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ




ం భారత రాజకీయాల్లో 'శత్రువుకు శత్రువు మిత్రుడు' అనే సూత్రం విపక్షాల ఐక్యతకు దిక్సూచిగా మారింది. ఇండియా కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం మరియు సీఈసీపై అభిశంసన తీర్మానం వంటి అంశాలు విపక్షాలను ఏకం చేయడానికి రాజకీయ అస్త్రాలుగా దొరికాయి. ఇవి కేవలం తీర్మానాలు మాత్రమే కావు, విపక్షాల ఐక్యతకు ఒక 'లిట్మస్ టెస్ట్' వంటివి. సంఖ్యాబలం లేకపోయినా ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో నెట్టగలమనే ఆత్మవిశ్వాసాన్ని ఇవి విపక్షాల్లో నింపాయి. అయితే, ఢిల్లీ స్థాయిలో కనిపిస్తున్న ఈ ఐక్యత రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి మాయమవుతోంది. బెంగాల్‌లో మమత వర్సెస్ కాంగ్రెస్–లెఫ్ట్, కేరళలో ఎల్డీఎఫ్ వర్సెస్ యూడీఎఫ్ పోరు విపక్షాల ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది. సీట్ల సర్దుబాటు, ప్రాంతీయ అస్తిత్వ పోరాటాలు ఈ కూటమికి పెను సవాలుగా మారాయి. తమిళనాడు, మహారాష్ట్రలో పొత్తులు బలంగా ఉన్నప్పటికీ, పంజాబ్, కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో విపక్షాల మధ్య 'పగటి పూట స్నేహం – రాత్రి పూట యుద్ధం' అనే చందంగా రాజకీయాలు సాగుతున్నాయి. శత్రువుకు శత్రువు మిత్రుడు అవుతారంటారు. ప్రస్తుతం దేశ రాజకీయాలు ఈ సమీకరణంతోనే నడుస్తున్నాయి. ముఖ్యంగా విపక్ష కూటమి. పైకి చూస్తే ఎవరికి వారే అన్నట్టుగా కనిపిస్తున్నా.. రాజకీయ శత్రువు కళ్ల ముందు కనిపించే సరికి.. ఏకం అవ్వాలనే కసి పెరుగుతోంది. నిజానికి, విపక్షాలకీ కలవాలనుంది. కలవడానికి బలమైన కారణాలూ ఉన్నాయ్. ఇండీ కూటమి విచ్ఛిన్నమైనా విపక్షాల్ని ఏకం చేయడానికి అస్త్రాలు వరుసగా దొరుకుతున్నాయ్. అందులో మొదటిది లోక్‌సభ స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం. అఫ్‌కోర్స్ ఆ తీర్మానం వీగిపోయింది. రెండ్రోజుల చర్చ తరువాత.. బుధవారం సాయంత్రం నాటి ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆ తీర్మానాన్ని తిరస్కరించింది లోక్‌సభ. నిజానికీ ఈ తీర్మానం వీగిపోతుందని విపక్షానికి కూడా తెలుసు. కాకపోతే.. అందులో ఓ రాజకీయ వ్యూహం ఉంది. ఇండీ కూటమి ఐక్యతకు అదో లిట్మస్ టెస్ట్ లాంటిది. ఈ తీర్మానం విపక్షాల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను పక్కన పెట్టి, వారిని ఒకే తాటిపైకి తెచ్చింది. ఎలా చెప్పగలరు అలా అంటే.. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు కలిసి ఉమ్మడిగా నోటీసు ఇచ్చాయి. తీర్మానంపై చర్చ జరిగినప్పుడు కూడా ఒక్కటిగానే నిలబడ్డాయి. ఓటింగ్ సమయంలో కలిసే ఉండాలని మాట్లాడుకున్నాయి. ఓవరాల్‌గా.. సీట్ల సర్దుబాటులో సమస్యలు ఉన్నప్పటికీ.. బీజేపీ వ్యతిరేక పోరాటంలో తామంతా ఒక్కటేననే సంకేతాన్ని ప్రజల్లోకి పంపాయి విపక్షాలు. అటు బెంగాల్ లో మాత్రం పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తమ ఉనికిని చాటుకోవడంతో పాటు మమతా బెనర్జీని గద్దె దించడమే పరమావధిగా ముందుకు సాగుతున్నాయి. గత ఎన్నికల్లో సున్నా స్థానాలకే పరిమితమైన ఈ కూటమి, ఈసారి క్షేత్రస్థాయిలో టీఎంసీ వ్యతిరేక ఓటును బీజేపీ వైపు మళ్లకుండా తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా తృణమూల్ ప్రభుత్వంపై ఉన్న అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలను అస్త్రాలుగా చేసుకుని మమతా కంచుకోటలను బద్దలు కొట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.మమతా బెనర్జీకి అండగా నిలిచే మైనారిటీ , గ్రామీణ ఓటు బ్యాంకును దెబ్బతీయడం ఈ కూటమి ప్రధాన ఉద్దేశం. గతంలో కాంగ్రెస్‌కు పట్టున్న మాల్దా, ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో టీఎంసీని అడ్డుకుంటే, రాష్ట్రస్థాయిలో మమతా ప్రాభవం తగ్గుతుందని వీరి అంచనా. మమతా బెనర్జీకి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతి ఓటు తమకే పడాలని, తద్వారా టీఎంసీని బలహీనపరిచి మళ్లీ రాష్ట్రంలో తాము ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని లెఫ్ట్–కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

ఈ టాస్క్ లో భాగంగానే వీరు సంయుక్తంగా భారీ ర్యాలీలు నిర్వహిస్తూ క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు.టీఎంసీకి వ్యతిరేకంగా నిరంతరం వీధుల్లో పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ వంటి యువజన సంఘాలను లెఫ్ట్ కూటమి ముందు వరుసలో నిలుపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జరిగిన కుంభకోణాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మమతా బెనర్జీ క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు. మమతా బెనర్జీని పూర్తిగా ఓడించలేకపోయినా, ఆమెకు మ్యాజిక్ ఫిగర్ అందకుండా చేయడమే ఈ కూటమి అసలు టాస్క్. తద్వారా రాష్ట్రంలో టీఎంసీ ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయవచ్చని వీరు భావిస్తున్నారు. మమతా వ్యతిరేక ఓట్లు కేవలం బీజేపీకే పడతాయనే భ్రమను తొలగించి, తటస్థ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడంలో ఈ కూటమి ఎంతవరకు సఫలమవుతుందనేది బెంగాల్ భవిష్యత్తును నిర్ణయించనుంది. ఒకవేళ వీరు గణనీయమైన స్థానాలు సాధిస్తే, అది బెంగాల్ రాజకీయాల్లో మమతా శకానికి ముగింపు పలికే తొలి అడుగు అవుతుందని అనుకోవచ్చు. మరో వైపు ఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రవేశపెట్టిన తీర్మానం నోటీసులో విపక్షాలు ఏడు ప్రధాన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అనుచిత ప్రవర్తన రుజువైందని, ఎన్నికల అవకతవకలపై విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, సామూహికంగా ఓటుహక్కును రద్దుచేశారని విపక్షాలు ఆరోపించాయి.

కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో పేర్కొన్నాయి. తమ ఆరోపణలకు బలంచేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి.రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలోనే సీఈసీని తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది సంతకాలు అవసరం. స్పీకర్ నోటీసును అంగీకరిస్తే ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది. ఆరోపణలు నిజమని తేలితే తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయసభల్లోనూ హాజరైన ఎంపీల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తే తీర్మానం నెగ్గుతుంది.

# కూటమిలో పైన పటారం..లోన లోటారం

**విజయవాడ – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బీజేపీ అగ్రనేతలు అత్యంత సమన్వయంతో, ఒకే మాట – ఒకే బాట అన్నట్లుగా ముందుకు సాగుతున్నారు. కానీ, క్షేత్రస్థాయి నియోజకవర్గాల్లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. పాత కక్షలు, ఆధిపత్య పోరాటాలు కూటమి నేతల మధ్య చిచ్చు పెడుతున్నాయి. కదిరిలో బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి గృహనిర్బంధం ఘటన ఈ అంతర్గత విభేదాలకు ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. రాజకీయేతర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకోవాలని చూడటం కూటమి భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకొనేలా చేస్తోంది.కదిరి తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఈ హైపర్ లోకల్ పోరు ముదురుతోంది. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో తమకు కనీస గౌరవం దక్కడం లేదని ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పార్టీ కాకుండా ఇతర పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. నిడదవోలు, తిరుపతి సహా చాలా చోట్ల ఇలాంటివి బహిరంగ వివాదాలకు కారణం




అయ్యాయి. మెజార్టీ నియోజకవర్గాల్లో పార్టీల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పాత ప్రత్యర్థులుగా ఉన్న నేతలు ఇప్పుడు ఒకే గొడుగు కిందకు వచ్చినా, మనసులు మాత్రం కలవలేదని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి.నామినేటెడ్ పోస్టుల పంపిణీ విషయంలో కూడా కింది స్థాయి కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జనసేన , బీజేపీ శ్రేణులు తమకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని భావిస్తుంటే, పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి పోరాడిన తమను కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాముఖ్యత ఇస్తున్నారని టీడీపీ క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ పవర్ షేరింగ్ చిక్కుముడిని విప్పకపోతే, అది రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఆధిపత్య పోరాటం ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు కూడా పాకుతున్నాయి. కదిరి రథోత్సవంలో విష్ణువర్ధన్ రెడ్డికి పర్మిషన్ లేదని టీడీపీ ఎమ్మెల్యే హుకుం జారీ చేయడం, బీజేపీ–టీడీపిల మధ్య ఉన్న దూరాన్ని పెంచింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వైసీపీ వంటి ప్రతిపక్షాలు దీన్ని అస్త్రంగా మార్చుకుని, కూటమిలో ఐక్యత లేదు అనే ప్రచారాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. ఇది కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలు గుర్తించకుండా చేస్తోంది. పై స్థాయిలో ఎంత ఐక్యత ఉన్నా, కింది స్థాయిలో కార్యకర్తలు, నాయకుల మధ్య సయోధ్య లేకపోతే అది సమస్యగా మారుతుంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ వెంటనే జోక్యం చేసుకుని నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీలను పటిష్టం చేయకపోతే, ఈ ఆధిపత్య పోరాటం చిలికి చిలికి గాలివానలా మారి కూటమిని ఇబ్బందుల్లోకి నెట్టే ప్రమాదం ఉందన్న భావన వ్యక్తమవుతోంది.

# అడుగడుగునా అడ్డంకులు... ముందుకు సాగేదెలా

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చాలనే రేవంత్ రెడ్డి సర్కార్ సంకల్పంలో 'మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్' కీలకమైనది. అయితే, ప్రారంభం నుంచీ ఈ ప్రాజెక్టు విమర్శలు, రాజకీయ వివాదాలు, నిర్వాసితుల ఆందోళనల మధ్య నలిగిపోతోంది. ఈ నేపథ్యంలో, అపోహలను తొలగించి, ప్రాజెక్టు పారదర్శకతను చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. 500 మంది నిపుణులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఈ ప్రాజెక్టు భవితవ్యాన్ని నిర్ణయించబోయే ఒక కీలక మలుపు.సాధారణంగా ఇలాంటి ప్రాజెక్టుల వివరణను అధికారులు లేదా కన్సల్టెంట్లు ఇస్తారు. కానీ మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎం స్వయంగా వివరణ ఇవ్వాలని నిర్ణయించుకోవడం వెనుక బలమైన రాజకీయ, పరిపాలనాపరమైన వ్యూహం ఉంది. బఫర్ జోన్ పరిధిలోని ఇళ్ల కూల్చివేతలు, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. బాధితుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు నేరుగా ముఖ్యమంత్రే హామీ ఇస్తున్నారు అనే నమ్మకాన్ని కలిగించడం దీని ప్రధాన ఉద్దేశం. మూసీని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో మారుస్తామన్న తన విజన్‌ను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లడం ద్వారా, అభివృద్ధి నిరోధకులు ఎవరో ప్రజలే తెల్చుకోవాలనే సంకేతాన్ని ఆయన ఇవ్వనున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల



ప్రతినిధులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి ఉన్న స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వారికి వివరించడం ద్వారా నిధుల సమీకరణను సులభతరం చేసుకోవడం మరో లక్ష్యంముఖ్యమంత్రి తన ప్రజెంటేషన్‌లో ఐదు దశల్లో జరగబోయే అభివృద్ధిని వివరించనున్నారు.

మొదటి దశలో చేపట్టబోయే పనులు, అందుకు అవసరమైన భూసేకరణ, రక్షణ గోడల నిర్మాణం గురించి క్లారిటీ ఇవ్వనున్నారు. 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలకు చట్టబద్ధంగా విలువ లేకపోయినా, మానవీయ కోణంలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రత్యామ్నాయ స్థలాలు, ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం హామీ ఇవ్వనున్నారు. బాపూఘాట్ వద్ద రూ.400 కోట్లతో నిర్మించ తలపెట్టిన 'గాంధీ సరోవర్', నది ఇరువైపులా నిర్మించబోయే ఎకనామిక్ జోన్ల గురించి విడమర్చి చెప్పనున్నారు.ప్రాజెక్టుకు మోక్షం కలగడం అనేది ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. మేధా పాట్కర్ వంటి సామాజిక కార్యకర్తలు ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరుతున్నారు. ప్రజెంటేషన్ తర్వాత నిర్వాసితుల అనుమానాలు పటాపంచలైతేనే క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అవుతాయి. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించారు. ఒకవేళ ప్రతిపక్షాలు సానుకూలంగా స్పందిస్తే ప్రాజెక్టుకు రాజకీయ అడ్డంకులు తొలగుతాయి. లేనిపక్షంలో ఇది కేవలం అధికార పక్ష 'షో'గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. కేవలం డిజైన్లు చూపడం కాకుండా, క్షేత్రస్థాయిలో పునరావాస పనులు ఏ మేరకు పకడ్బందీగా జరుగుతాయన్న దానిపైనే ప్రాజెక్టు విజయం ఆధారపడి ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రజెంటేషన్ ద్వారా మూసీ ప్రాజెక్టును రాజకీయ వివాదం నుంచి అభివృద్ధి అజెండాగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం ఒక ప్రసంగం కాదు, హైదరాబాద్ భవిష్యత్తుపై ఆయన ఇస్తున్న భరోసా. ఈ వివరణ ప్రజల్లోకి బలంగా వెళ్తే, దశాబ్దాల కాలంగా మురుగు కూపంగా మారిన మూసీకి నిజంగానే పునరుజ్జీవం లభించే అవకాశం ఉంది. ఈ ప్రెజెంటేషన్ ఒక రకంగా మూసీ ప్రాజెక్టుకు అగ్నిపరీక్ష వంటిదని చెప్పవచ్చు.

# చివరి దశకు మావోయిస్టుల పోరాటం

**వరంగల్ – సూర్య వాస్తవం**

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక కీలకమైన అధ్యాయం అవిష్కృతంకానుంది. దశాబ్దాల కాలంగా సాయుధ పోరాట బాటలో సాగిన మావోయిస్టులు భారీ సంఖ్యలో జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమయ్యారు. . దశాబ్దాల కాలంపాటు అజ్ఞాతంలో ఉండి, సాయుధ పోరాటమే మార్గమని నమ్మిన మావోయిస్టు అగ్రనేతలు రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత సీనియర్ నాయకులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. దాదాపు గంటసేపు సాగిన సమావేశంలో మావోయిస్టు నేతలు తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు. వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీ విషయం కూడా చర్చకు వచ్చింది. నాలుగున్నర దశాబ్దాల పాటు అడవిని నమ్ముకొని పోరాటం చేసిన కీలక నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవలే డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయిన మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు, సెంట్రల్ మిలటరీ కమిషన్ ఇన్‌ఛార్జీ తిప్పిరి తిరుపతి(దేవ్‌జి), కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి(సంగ్రామ్), రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు(జగన్), రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి (గంగన్న) ముఖ్యమంత్రిని కలిశారు. వీరితోపాటు గతంలోనే లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాద్, పోతుల పద్మావతి కూడా ఉన్నారు. ఈ భేటీలో మావోయిస్టు నేతలు ఒక సంచలన ప్రతిపాదన చేశారు. కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే సాయుధ పోరాటాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో




కొనసాగిస్తామని పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని రద్దు చేస్తామని దేవ్‌జి, రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అనుసరించిన పోరాట పంథాను వదిలి, చట్టపరంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్టు వెల్లడించారు. అంతేకాకుండా, ప్రభుత్వాలు సహరిస్తే రాజకీయ పార్టీగా మార్చేందుకు కూడా సిద్ధమని వారు తెలిపారు. ఈ ప్రతిపాదనపై స్పందించిన రేవంత్ రెడ్డి, ఈ అంశం తన పరిధిలో లేదని త్వరలోనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసినప్పుడు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు. కేంద్రం ఓకే అంటే కేంద్ర హోంమంత్రిని ఇక్కడికి పిలిపించి, ఒక భారీ సభ ఏర్పాటు చేసి ఈ విషయాన్ని ప్రకటిస్తామని సీఎం చెప్పారు. మావోయిస్టు నేతలు తమ పునరావాసం, ఇతర మౌలిక వసతుల గురించి ముఖ్యమంత్రి కీలక అభ్యర్థనలు చేశారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణమే ఆరోగ్య శ్రీ సదుపాయం కల్పించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం లొంగిపోయిన వారికి 30 ఏళ్ల క్రితం నాటి రివార్డు సొమ్మునే ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఇది ఎక్కువగా ఉందని తెలిపారు. దీనిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై క్యాబినెట్‌లో చర్చిస్తామని, అయితే వ్యవసాయ భూమి ఇవ్వడం సాధ్యం కాదని సీఎం స్పష్టం చేశారు. ఏవైనా రాజకీయ అంశాలు ఉంటే ప్రభుత్వ సలహాదారు కేశవరావును, ఆర్థికపరమైన అంశాల కోసం వేం నరేందర్‌రెడ్డిని కలవాలని సీఎం సూచించారు. జన జీవన స్రవంతిలో కలిసిన నేతలకు ఎలాంటి భద్రతా పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. హింస దేనికీ పరిష్కారం కాదని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆయన హితవు పలికారు. సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్‌కు చెందిన సుజాతక్కతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మల్లోజుల కోటేశ్వరరావు భార్య అయిన ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలు, వారికి ప్రభుత్వం తరఫున అందే పునరావాస ప్యాకేజీలు, ఈ పరిణామం వెనుక ఉన్న కీలక అంశాలను సీఎం వివరించే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం తక్షణ సహాయంతో పాటు, వారు సమాజంలో గౌరవప్రదంగా బతకడానికి అవసరమయ్యే ఉపాధి, ఇతర వసతులను కల్పిస్తుంది. ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, హింసను వీడి వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని బలమైన సందేశాన్ని పంపాలని భావిస్తున్నారు.

# ఉత్తమ సేవలతోనే
# ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు

### - డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి




**రాయచోటి – సూర్య వాస్తవం:** ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు.. సంబేపల్లి మండలం మోటకట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని బి.ఎస్. పద్మావతికి జాతీయ ఉత్తమ విద్యావేత్త పురస్కారం లభించిన సందర్భంగా శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పాఠశాలలో ఎస్టియు సంబేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆమెకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దానిని నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ మాట్లాడుతూ బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ పురస్కారాలను అందజేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఆంగ్ల ఉపాధ్యాయురాలు గా బి.ఎస్. పద్మావతి అందించిన సేవలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఆమె చేసిన అహర్నిశ కృషి ఫలితంగా ఈ అవార్డుకు ఎంపికయ్యారని అన్నారు.

ఈ అవార్డుతో పాటు ఆమెకు రూ.51,000 నగదు బహుమతి అందించడం విశేషమన్నారు. అనంతరం అతిథులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు దుశ్శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో బి.ఎస్. పద్మావతిను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు వై. రవీంద్రనాథ్ రెడ్డి, డివిజనల్ కన్వీనర్ మురళీకుమార్, ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, జిల్లా నాయకులు దామోదర్ రెడ్డి, వెంకటరమణ, మంగేనాయక, మండల గౌరవ అధ్యక్షులు వెంకటయ్య,

ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, ఆర్థిక కార్యదర్శి శరణ్య, పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వేణుమాధవ్ రాజు, ఉపాధ్యాయులు నాగశేషారెడ్డి, చిదంబరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటే
## క్రిమినల్ కేసులు చేపడతాం

**- అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతాం....**
**- ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ వెంకటరమణ**




**రాయదుర్గం– సూర్య వాస్తవం :** ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటూ అక్రమ ఇసుక తరలిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న ఇసుక మాఫియాకు రూరల్ సీఐ వెంకటరమణ హెచ్చ రించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఐదు మండలాలలో అక్రమంగా ఇసుక రవాణా చేసి, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రానికి ఇసుకను తరలించి, ఇసుకను డంపింగ్ చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన అక్రమ ఇసుక తరలించే వ్యక్తులపై క్రిమినల్ కేసులు చేపడతామని సీఐ వెంకటరమణ పేర్కొన్నారు. బొమ్మనహాళ్ మండలం కలవల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు, ఒక జెసిపిని సిజెసి క్రిమినల్ కేసులు పెట్టినట్లు సీఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేపడితే పోలీసులు ఉక్కు పాదం మోపుతామని సీఐ హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ధ్యేయం!

### - శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్




**శ్రీ సత్య సాయి జిల్లా – సూర్య వాస్తవం :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి పట్టణం మున్సిపల్ 10,11 వార్డుల సంబంధించిన 'ప్రజా దర్బార్' రాయచోటి రోడ్డు సిరి కల్చర్ ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నాను. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించాను. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు నా కృషి కొనసాగుతుందని కొనియాడారు.

## సఫూరా మసీద్ ప్రాంగణంలో భారీ ఇఫ్తార్ విందు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మసీద్ ఆవరణంలో ఉపవాస దీక్షను విరమించారు






**రాయచోటి – సూర్య వాస్తవం, మార్చి 14:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాయచోటి పట్టణములోని కొలిమి మిట్ట సఫుర మసీద్‌లో టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయగిరి మస్తాన్ ల ఆధ్వర్యంలో శనివారం వారిచ్చిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిరోజూ సూర్యాస్తమయం తర్వాత సాయంత్రం ఈ భోజనం చేస్తారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయి. రంజాన్ నెలలో తెల్లవారుజామున తీసుకునే భోజనాన్ని 'సెహ్రీ' అని సాయంత్రం విరమణ భోజనాన్ని 'ఇఫ్తార్' అని పిలుస్తారని ఆయన చెప్పారు. ముస్లిం మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని,మైనార్టీ సోదరులు సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగపరుచుకోవాలని మంత్రి మండిపల్లి తెలియజేశారు. ముస్లిం మైనార్టీ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కొండంతండగా ఉంటుందని ఇటువంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు గాజుల ఖాదర్ బాషా, పీర్ మహమ్మద్, ఇమ్రాన్ అలీ, అష్రఫ్ అలి, ఖాదర్ బాషా, ఇర్షాద్ ఖాన్, లారీ భాష, ఖలీల్, రాజు, దస్తగిరి, మదన్ కుమార్ తదితరులు, పాల్గొన్నారు,

## రాజీ మార్గమే రాజ మార్గం

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** రాజీ మార్గమే రాజమార్గమని లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టు జడ్జి భరత్ కమల్ పేర్కొన్నారు. జాతీయ లోకాదళత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక లక్కిరెడ్డిపల్లె కోర్టు నందు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి భరత్ కమల్ మాట్లాడుతూ క్షణికావేశానికి గురికాకూడదని చిన్న చిన్న విషయాలు పోలీసులు కోర్టు వరకు వెళ్లకుండా గ్రామములోనే సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం సివిల్ క్రిమినల్ ఎక్సైజ్ తదితర 8093 కేసులు పరిష్కారమయ్యాయి అని దీనికి సంబంధించిన మొండి బకాయిలు 7,70, 084 రూపాయలు వసూలైనట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై గోల్కొండ శోభ , న్యాయవాదులు రామచంద్రారెడ్డి రెడ్డన్న బాలాజీ రెడ్డి చెన్న కృష్ణయ్య కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఐ కృష్ణంరాజు నాయక్



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** మండల కేంద్రంలో లక్కిరెడ్డిపల్లి లోని మూడు పరీక్ష కేంద్రాలను శనివారము లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ శోభ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రేపటి నుంచి ప్రారంభమవుతున్నాయి.దీంతో ఎక్కడే గాని ఎలాంటి మాస్ కాపీలు లేకుండా అల్లరి మూకలు అల్లర్లు చేయకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేల చూడాలని పరీక్ష కేంద్రాల్లోని చీఫ్ డిపార్ట్మెంటల్ డివోలకు తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటాయని కేంద్రానికి వంద మెట్లు దూరంలో ఉండాలని ఆయన తెలియజేశారు. ఏదైనా అల్లర్లకు పాల్పడితే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల వ్యాపార అభివృద్ధి లక్ష్యం

### - అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ




**అనంతపురం– సూర్య వాస్తవం:** దివ్యాంగుల వ్యాపారాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురం స్పోక్, అటల్ ఇంక్యుబేటర్ సెంటర్ ఎస్.కే.యూ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఐదు రోజుల పాటు జరిగిన వ్యాపార శిక్షణ అభివృద్ధి కార్యక్రమం ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి ఆర్.డి.టి డైరెక్టర్ రఫీక్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం స్పోక్ సి.ఈ.ఓ. డా.ఆర్ హఫీజ్ భాషా, ఏఐసిఎస్కెయూ సీఈవో డా.చంద్ర మౌళి, ఇగ్నైట్ ప్రాజెక్టు మేనేజర్ నఫీసా పర్వీన్, రతన్ టాటా టీమ్ ఎం.సమీరాబాను, పరమేష్ నాయక్ , స్పాన్సర్లు కెనరా బ్యాంక్ మేనేజర్ కార్తికేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దివ్యంగులు తమ స్కిల్స్ ను పెంపొందించుకొని వ్యాపార రంగం లో అవకాశాలు అందుకోవాలని కోరారు. అందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగులకు రూ. 6 వేల నుంచి రూ.15 వేల వరకు వివిధ రకాల పెన్షన్లు అందజేస్తుందని, వికలాంగుల భవనానికి తన కోటా కింద నిధులు మంజూరు చేస్తామని, ఆర్టీసీ రైల్వేలో ప్రత్యేక రిజర్వేషన్ సదుపా కల్పించాలని, ఇన్నోవేషన్ ద్వారా కూడా విభిన్న ప్రతిభావంతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపీ తెలియజేశారు. నారాయణ స్వామి మాట్లాడుతూ ఐదు రోజుల ట్రైనింగ్ తర్వాత దివ్యాంగులు అద్భుతమైన వ్యాపార ఆలోచనతో ముందుకు రావడం వ్యాపార రంగంలో దివ్యాంగుల ఉన్నతికి సూచికగా పేర్కొన్నారు. డా. హఫీజ్ భాషా మాట్లాడుతూ ఉదయం నుంచి దాదాపు 40 మంది తమ ఆలోచనలు పంచుకున్నారని, వాటిలో ఎంపికైన ఆలోచనలకు తదుపరి శిక్షణ, ఆర్ టి ఐ హెచ్ నుంచి సహకారం ప్రభుత్వం తరపున అందుతాయని తెలిపారు.

## ఇఫ్తార్ విందులో ప్రత్యేక ప్రార్థనలు




**వేముల – సూర్య వాస్తవం :** వేల్పుల స్థానిక నూరీ మసీద్ లో రామలింగారెడ్డి (వేల్పుల రాము) ఆధ్వర్యంలో గ్రామం మొత్తానికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.. ముస్లిం మత పెద్దలు ఇఫ్తార్ విందులో ప్రత్యేక ఆహ్వానం మేరకు వైయస్ మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.. స్థానిక ఎంపీటీసీ డాక్టర్ బాబ్జాన్ మధుసూదన్ రెడ్డికి , వేల్పుల రాముకి శాలువాతో సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ భాషా సంఘం ఓతుర్ రసూలు ముస్లిం నాయకులు నూరుల్లా, షబ్బీర్, జహీర్, జిలాని, సాహిల్, బాబా, కో ఆప్షన్ మహాబూ

## కల్లూరులో వైభవంగా నిశ్చితార్థం

### హాజరైన అనంత వెంకట్రామిరెడ్డి, మాజీమంత్రి సాకే శైలజనాథ్

**శింగనమల– సూర్య వాస్తవం :** శింగనమల మండలం, కల్లుమడి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వాల్మీకి కొండయ్య కుమార్తె నిశ్చితార్థ వేడుక కల్లూరులోని ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. వైయస్సార్సీపి నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, గార్లదిన్నె నారాయణ రెడ్డి. నూతన వధూవరులను పుష్పగుచ్ఛాలతో ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పలువురు ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో

# మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి




**పులివెందుల – సూర్య వాస్తవం :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి చేపట్టిన టువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు అమలాపురం జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, వెధర్లపాలెం నందు పాల్గొన్న పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్రెడ్డి. మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు ప్రజల నుంచి విశేషమైనటువంటి స్పందన వస్తుందని వారి పోరాట ఫలితంగానే నేటి ప్రభుత్వాలు తీసుకొచ్చి నటువంటి కొత్త చట్టాలను మరో రెండు నెలలు వాయిదా పడిందని, నేడుకొనసాగుతున్నటువంటి ఉపాధి హామీ చట్టం ను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారని, వైయస్ షర్మిల రెడ్డి చేపడుతున్నటువంటి సభలకు అశేష జనవాహిని తండోపతండాలుగా తరలివస్తున్నారని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశ్వశాంతి భవన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి




**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలో ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి విశ్వశాంతి భవన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భవన ప్రారంభోత్సవం అనంతరం, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రాజయోగిని జయంతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్ఘాటన వేడుకల్లో వేంపల్లె, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట ప్రాంతాలతో పాటు కర్ణాటక,తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఓం శాంతి బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు. ఆధ్యాత్మికత ద్వారానే మనశ్శాంతి లభిస్తుందని, ఇలాంటి సేవా కేంద్రాలు సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# విజయవంతంగా ముగిసిన భాగవత సప్తాహ పఠనం

### - సభ్యులందరికీ ఘన సన్మానం



**పులివెందుల రూరల్ – సూర్య వాస్తవం :** వైఎస్ఆర్ కడప జిల్లా బి మఠంమండలం బ్రహ్మం సాగర్ సమీపంలో శ్రీ అవదూతయోగీంద్ర నారాయణరెడ్డి స్వామి 112ఆరాధన సందర్భంగా ఈ నెల 8 నుంచి శనివారం 14 తేదీ వరకు నిర్వ హించిన భాగవత సప్త హ పఠనంవిజయ వంతంగా ముగిసింది. ఆలయం చుట్టూ మహిళలచే ఓం నమో భగవతే వాసు దేవాయ అంటూ కలశ. ప్రదర్శనం నిర్వహించారు. తర్వాత బ్రహ్మంసాగర్‌లో భాగవత పండితులు, మహిళలు తదితరులు అవబృత స్నానం నిర్వహించారు. భాగవత పండితులకు భాగవత సప్తాహ పఠణం నిర్వాహకులు అయిన బొమ్మ వీర గోపాల్ రెడ్డి భాగవత పఠణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బొమ్ము వీరగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణరెడ్డి స్వామి 112 వ ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని, ఈ దేవాలయంలో భాగవత సప్తాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయదలచి నేను పిలిచిన వెంటనే పులివెందుల, కర్నూలు, బద్వేలు, పెద్ద చీయ పాడు రెడ్డి పల్లె, సావిశెట్టిపల్లె, చిన్నయ్య గారి పల్లె తదితర ప్రాంతాల నుంచి వివిధ పండితులు మేధావులు తరలివచ్చి ఈ బృహత్ కార్యక్రమాన్ని ఎనిమిది రోజులపాటు అత్యద్భుతంగా చదివి భక్తులకు వినిపించి లోకం అంటే ఏమిటో తెలియజేసి ఈనాడు జరిగే ప్రతి అంశాన్ని ఆనాడు భగవద్గీతలో గాని, భాగవతంలో కానీ అనేక అంశాలను పొందుపరిచి చెప్పారని, కళ్లకు కనిపించే లాగా భాగవతాన్ని చదువుతూ, అర్థాన్ని ప్రజలకు తెలియజేసిన నిష్ణాతులైనటువంటి, పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు వంగా నారాయ రెడ్డి, ఆగడూరు రఘు రామిరెడ్డి, పల్లే రమణారెడ్డి, రాయల సీమ భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జీయాగంటి బాల కృష్ణారెడ్డి, మురుకుటి చిన్న గురువిరెడ్డి, రిటైర్డ్ తెలుగు పండితులు రామిరెడ్డి, ఉపాధ్యాయుడు నారాయణస్వామి, శివనారాయణ రెడ్డి, వీర గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మేధావులు పెద్దలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటితో ఏపీజేఏసీ అధ్యక్షుడు భేటి



**అనంతపురం – సూర్య వాస్తవం :** ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఉద్యోగుల సమస్యలతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. ఉద్యోగుల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెఏసి అమరావతి ఛైర్మన్ ఆర్. ఎన్ దివాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ

### 400 కిట్లు పంపిణీ చేసిన మక్కా మజీద్ యూత్

### - పవిత్రమైన రంజాన్‌లో పేదలకు ఆదుకోవడం... మా అదృష్టం

### - డాక్టర్ మన్సూర్ అలీ ఖాన్ డాక్టర్ షబ్బీర్





**రాయదుర్గం – సూర్య వాస్తవం :** పవిత్రమైన రంజాన్ మాసంలో నిరుపేద కుటుంబ ప్రజలకు దాదాపుగా 400 కిట్లు మక్కా మసీదు యూత్ ఆర్గనైజర్ అద్వర్యంలో డాక్టర్ మన్సూర్ ఆలీ ఖాన్, డాక్టర్ షబ్బీర్ కొలిమి సలీం అశ్వక్ సమీర్ సుహేల్ యాసిన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా... మక్కా మసీద్ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ..... పవిత్రమైన రంజాన్ మాసంలో నిరుపేద కుటుంబ ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం గర్వకారణమన్నారు. పట్టణంలోని దాదాపుగా 400 మంది నిరుపేద కుటుంబ సభ్యులకు మిత్రుల సరుకులు మక్కా మసీద్ యూత్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో దాతల సహ కారంతో పేదలకు పంపిణీ చేయడం నేటికీ ఇది ఆరవ సంవత్సరము అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలకు మక్కా మసీద్ ఆర్గనైజర్ ముందుండి సేవా కార్యక్రమాలు చేయడానికి బాటలు వేస్తుందన్నారు. నిరుపేద కుటుంబ ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి సోదర భావంతో సేవా కార్యక్రమాలు రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి నిరుపేద ముస్లిం అల్లాను ప్రార్థించి పవిత్రమైన రంజాన్ పండుగను చేసుకోవడానికి ఆర్గనైజర్ మానవత్వంతో పేదల పట్ల దాతృత్వం చాటుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో.. ముస్లిం సోదరులు ఆర్గనైజర్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం సందర్శించారు. ఆయనకు ఆలయ నిర్వాహకుడు మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎంపి అవినాష్ రెడ్డిని శాలువ కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పీటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పలితాలల్లో విద్యార్థులు ప్రతిభ చూపాలి

### - నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి

**వేంపల్లె – సూర్య వాస్తవం :** విద్యార్థులు పదవ తరగతి పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాసి ఉన్నత పౌరులుగా ఎదగాలని నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం వేంపల్లె పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.





## సౌత్ జోన్ క్రీడా పోటీలలో లయోలా పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

**పులివెందుల – సూర్య వాస్తవం :** ఈనెల 13, 14వ తేదీలలో కేరళ రాష్ట్రంలోని కొల్లం జిల్లాలోని యూకేఎఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సౌత్ జోన్ క్రీడా పోటీలలో లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ బ్రిట్టో తెలిపారు. శనివారం ఆయన తెలుపుతూ తమ కళాశాలకు చెందిన సాల్మన్ రాజు, సి.నాగమణికంఠలు టేబుల్ టెన్నిస్లో విన్నర్స్ నిలిచారని, లాంగ్ జంప్ అజరుద్దీన్ తృతీయస్థానంలో నిలిచారన్నారు. తమ కళాశాల తరపున ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా, అందులో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించారన్నారు. విద్యార్థుల ప్రతిభపట్ల కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



# అన్నదాత కళ్ళలో ఆనందమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

**శాంతిపురం - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణగా పేరుగాంచినదని దేశానికి అన్నం పెట్టే రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు,మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, గౌరిని వారి శ్రీనివాసులు తెలిపారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని గౌని వారి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' ద్వారా ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తూ దేశంలోనే అత్యధిక భరోసాని స్తోందన్నారు. తాజాగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,670 కోట్లను నేరుగా జమ చేసి కుటుంబ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందన్నారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, డ్రోన్ సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటుతో వ్యవసాయాన్ని ఆధునీకరిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేస్తూ, ధాన్యం సేకరణలో పారదర్శకత, ఆక్వా రైతులకు రాయితీ విద్యుత్ కల్పిస్తూ అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. సంక్షేమం, సాంకేతికతలతో వ్యవసాయాన్ని సుస్థిరం



చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందన్నారు.సూపర్ సిక్స్ ని కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ చేసిందన్నారు.శుక్రవారం 'అన్నదాత-సుఖీభవ' మూడవ విడత నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర సహకారంతో అమలు అవుతున్న ఈ పథకం మూడో విడత నిధులను సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారన్నారు.

మూడవ విడతగా 46.85 లక్షల మందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్లో రూ.6,000 జమ చేశారన్నారు. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయన్నారు. ఇందులో రాష్ట్ర వాటా రూ.1,874 కోట్లు అని వివరించారు.ఇప్పటికే రెండు విడతల కలిపి రూ.14 వేలను ప్రభుత్వం అందించిందని, 2025 ఆగస్ట్ 2న మొదటి విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు, నవంబర్ 19న రెండవ విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు కలిపి రూ.6,309 కోట్లు రైతులకు అందించిందన్నారు. ఒక్క ఏడాదిలోనే రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం రూ.8,985 కోట్లు అందించినట్లు అవుతుందన్నారు. ఇందులో రాష్ట్ర వాటా రూ.6,560 కోట్లు కాగా, కేంద్రం వాటా రూ.2,425 కోట్లుఅని ఆయన తెలిపారు. ధరల స్థితి కరణతో అండగా: ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు రూ.310 కోట్లు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. గిట్టుబాటు ధర కోసం రూ.500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామన్నారు. మామిడి కూడా గిట్టుబాటు ధర రాక రైతులు ఇబ్బంది పడ్డారని,ప్రతి కేజీకి రూ.4 లు ఇచ్చామన్నారు. పొగాకు రైతులకు రూ.200 కోట్లకు పైగా సాయం అందించామన్నారు.

ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేలు, టమాటా రైతులను, కోకో రైతులను ఆదుకున్నామన్నారు. రూ.1338 కోట్ల రూపాయలు నష్టపోయిన రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.గత పాలన వల్ల రాష్ట్రం అప్పుల సుడిగుండంలో నెట్టబడిందని విమర్శించారు. పెట్టుబడులు పెట్టేవారు కూడా రాలేదన్నారు. ఈ 20 నెలల్లో ఒక్కో అడుగు ముందుకు వేసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ముందుకెళ్తున్నాం. 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే రైతుల ఖాతాలో కూటమి ప్రభుత్వం డబ్బులు వేస్తోందన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకొని గెలిపించారు...

**- తిరువళ్ళురులో కెఎంఎస్ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలు సమావేశం...**

**- అభ్యర్థి గెలుపుకే పని చేయాలి...**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు**



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఛాలెంజ్గా తీసుకొని ప్రతి కార్యకర్త అభ్యర్థి గెలుపు శక్తివంచనీయ లేకుండా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి తిరువళ్లూరు కేయం ఎస్ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ..... త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి బిజెపి అభ్యర్థిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తల సమా వేశంలో కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జండా ఎగరవేయాలి అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే తమిళనాడు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టాల్సిందేనని కాపు ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డికి తమిళనాడులో బిజెపి నాయకులు ఘన సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సతీష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ ఆర్గనైజర్ కమిటీ సభ్యులు రాజకుమార్, ఎస్సీ ఎస్టీ మహిళ యువ కిషన్ తదితర నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి సాకే మురళీకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చొప్ప చంద్ర, పురుషోత్తమ రెడ్డి,మండల అధ్యక్షులు తోట ఓబులేష్,రామకృష్ణ, ఎర్రి స్వామి, రవి సుధాకర్, నాయకులు మధుశేఖర్, భాస్కర్, తోట రామ్మోహన్, కులయప్ప,లోకేష్, చరణ్ కుమార్, రహంతుల్లా, రామయ్య, సురేష్,జగన్నాథ్,సింగనమల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ - ప్రతి సామాన్యుడికి కొండంత భరోసా కూటమి

**- టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి**

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి, నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం



జరిగింది. వారు అందించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యల సత్వర పరిష్కారా నికై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశాను.ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తా మని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ నిరుత్సాహపడవద్దు ప్రతి ఒక్కరికి గ్యాస్ అందిస్తాం

**- ఇబ్బందులు తలెత్తకుండా**

**గ్యాస్ సకాలంలో అందేలా చూస్తాం**

**- డీఎస్పీ ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ**



**పులివెందుల - సూర్య వాస్తవం :** ఎవరు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరికి గ్యాస్ అందేలా చూస్తామని, డి.ఎస్.పి మురళి నాయక్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ లు అన్నారు. శనివారం పట్టణంలోని హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ కోసం వినియోగదారులు బారులు తీరి గ్యాస్ కోసం ఎగబడుతుండడంతో విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళి నాయక్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ లు అక్కడికి చేరుకొని ఓటిపి వచ్చిన వినియోగదారులకు గ్యాస్ బండలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరూ నిరుత్సాహపడవద్దని ప్రతి ఒక్కరికి గ్యాస్ అందుతుందని వారన్నారు. వంటగ్యాస్ బుక్ చేసుకుని ఓటిపి వచ్చిన వారి ఇంటి వద్దకు కూడా వంట గ్యాస్ పంపించేందుకు ఏర్పాట్లు కూడా గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడడం జరుగుతుందన్నారు. వంటగ్యాస్ కొంచెం కొరత ఉండడంతో ఆలస్యమవుతుందని వారన్నారు. రెండు మూడు రోజులలో గ్యాస్ బుక్ చేసిన ప్రతి ఒక్కరికి గ్యాస్ అందేలా చూస్తామన్నారు. ఈ విధంగా గ్యాస్ కోసం ఎగబడితే ఎవరికి అందకుండా పోతుందన్నారు. ఓటిపి వచ్చిన తారీకును బట్టి ప్రతి ఒక్కరికి గ్యాస్ ను అందజేస్తామన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని వినియోగదారులకు వారు సూచించారు.


# శనిగల గోదామును పరిశీలించిన డిస్ట్రిక్, బిజినెస్ మేనేజర్‌లు

**లింగాల - సూర్య వాస్తవం :** లింగాల మండలంలో రైతులు నుండి కొనుగోలు చేస్తున్న శనిగల గోదాముని శనివారం డిస్టిక్ మేనేజర్ ప్రమీల దేవి, బిజినెస్ మేనేజర్ ఖాదరవల్లి లు పరిశీలిం చారు. ఈ సందర్భంగాగోదాం ఇన్చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరంరైతులు తెచ్చిన శనిగల నాణ్యతను వారు



పరిశీలించారు. శనిగలు తూకాలు వేసే విధానాన్ని పరిశీలించారు. శనగల మూటలకు ట్యాగులు సక్రమంగా వేస్తున్నారా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పండించిన శనిగలపంటకు ప్రభుత్వం 5875 రూపాయలు గిట్టుబాటు ధరను కల్పించిందన్నారు. రైతులు ఎవరు దళారులకు శనగలు వేసి మోసపోవద్దన్నారు. దళారులు 5300,5400 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారన్నారు. వారికి ఎవరికీ ఇవ్వకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోదాములకు రైతులు పండించిన శనగలను చేర్చాలన్నారు. మీరు వేసిన శనగలకు 15 రోజుల లోపల డబ్బులు మీ ఖాతాలో జమ అవడం జరుగుతుందన్నారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి బిజెపి కో- కన్వీనర్ కుందు శ్రీనివాస్ రెడ్డి వినతి



**శింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ ఇ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి శింగనమల నియోజక వర్గ ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ కి పత్రిక ముఖంగా తెలియ చేయడము ఏమనగా శింగనమల నియోజక వర్గంలో చాలా మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో అన్ని కులాల వారు రైతులుగా ఉన్నారు.అటువంటి రైతులు ట్రాన్స్ఫార్మర్ కి అప్లై చేసి సంవత్సరాల తరబడి ఉన్న ట్రాన్స్ఫార్మర్లు రాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.రైతులు చెను దున్ని,విత్తనము వేసి, వర్షము కోసము ఎదురు చూడకుండా, ప్రత్యామ్నాయం గా ,బోరు వేసి , ఆ బోరులో ఉన్న నీటిని తొడటానికి 7హాస్పర్,10 హాస్పర్,12,లేక 20 హాస్పార్ మోటార్లు, తెచ్చుకొని దానికి తగిన వైర్, లక్షలు ఖర్చు పెట్టి తీసుకొని ఈ ట్రాన్స్ఫార్మర్ కి అప్లై చేసి వాటికి 40 లేదా50 వేలు డబ్బులు కట్టి ,మొత్తము స్టార్టింగ్ బోరు వేసిన దగ్గరనుండి ట్రాన్స్ఫార్మర్ వచ్చే వరకు కనీసము 5 లక్షల వరకు ఖర్చు అవుతుంది.ఇంత డబ్బు ఖర్చు పెట్టిన పంట పండుతుంది అన్న నమ్మకము లేదు.తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షము రాకపోవడం,బోర్లు ఎండిపోవడం,పంట ఎండిపోవడం జరుగుతుంది. ఇంతలా రైతులు కష్టపడుతుంటే ,రైతులకు మాత్రం వేరే దారిలేక వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. అటువంటి రైతులకు ట్రాన్స్ఫార్మర్ అప్లై చేసిన వెంటనే, ట్రాన్స్ఫార్మర్ ఇవ్వకుండా సంవత్సరాల తరబడి అధికారులు కాలయాపన చేస్తున్నారు ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వము దృష్టికి తీసుకొనిపోయి రైతుల సమస్యలను తీర్చాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంఎల్ఏకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్, మధుసూదన్, రామనాథ రెడ్డి, రాజశేకర్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, చెన్నారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అవగాహన సదస్సు




**వేంపల్లె - సూర్య వాస్తవం :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్కే వ్యాలీ ప్రాంగణంలో ఐహెచ్ ఆర్‌పీసీ ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ కార్యాలయం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ.వీ.ఎస్.ఎస్. కుమారస్వామి గుప్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్త మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని పేర్కొన్నారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, క్రమశిక్షణతో కూడిన లక్ష్యాలను ఏర్పరుచు కోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు.సదస్సులో భాగంగా సైబర్ క్రైమ్, డిజిటల్ భద్రత, మొబైల్ ఫోన్ల మితిమీరిన వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు వ్యక్తిగత ఆరోగ్యంపై నిపుణులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వాడుతూ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి. రవికుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డి. రమేష్ కైలాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన పాల్యం సుధాకర్

**- రూ.లక్ష ఆర్థిక సాయం అందజేత**

**శ్రీ సత్య సాయి జిల్లా - సూర్య వాస్తవం :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి బ్రహ్మోత్సవాల రథోత్సవం సందర్భంగా ప్రమాదవశాత్తు తేరు కింద గాయపడిన బాధితులు అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి 50 వేల రూపాయల విరాళం ప్రకటించిన రియాల్టర్ పాల్యం సుధాకర్. అదే విధంగా నల్లచెరువు మండల కేంద్రంలోని చేపల కృష్ణమూర్తి అనే వ్యక్తి భార్యకు ఆపరేషన్ నిమిత్తం 50 వేల రూపాయలను ప్రకటించిన పాల్యం సుధాకర్. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాధితులను వ్యక్తిగతంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు పాల్యం సుధాకర్‌కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ట్రెడిషనల్ లుక్‌లో అందంగా ముస్తాబైన త్రిష

## .. ఫోటోలు వైరల్



తెలుగు, తమిళ్ భాషల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న అతి కొద్దిమంది నటీమణులలో త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా .. ఇప్పటికీ చెరగని అందంతో.. వరుస ఆఫర్లతో బిజీగా మారింది. ఇక అలాంటి ఈమె ఈ మధ్యకాలంలో స్టార్ సీనియర్ హీరోల చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ముఖ్యంగా నయనతారతో అప్పటికీ ఇప్పటికీ పోటీ పడుతోంది. ఈ క్రమంలోనే మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాలో హీరోయిన్గా నటించిన త్రిష.. ఈ ఏడాది సమ్మర్ కానుకగా ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది.

**వ్యక్తిగతంగా ఎన్నో విమర్శలు..**

ఇదిలా ఉండగా మరొకవైపు కోలీవుడ్ హీరో విజయ్ తో రిలేషన్ లో ఉందనే వార్తలను విపరీతంగా ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ విషయంపై అటు కోలీవుడ్ దర్శక నిర్మాతలతో పాటు పలువురు నటులు కూడా వీరి బంధం పై కామెంట్లు చేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా ఈ విషయంలో తలదూర్చడంతో అటు విజయ్ ను రాజకీయంగా తొక్కేయడానికి త్రిషను అడ్డం పెట్టుకొని కామెంట్లు చేస్తున్నారు అనే వార్తలు తమిళ తంబీల నుంచి కూడా వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా త్రిష – విజయ్ మధ్య స్నేహబంధం ఉన్నప్పటికీ ఏదో ఉందనే రూమర్స్ క్రియేట్ చేస్తూ వైరల్ చేస్తున్నారు.

**విమర్శల వేళ చెరగని నువ్వు..**

దీనికి తోడు సోషల్ మీడియాలో ఎన్ని రూమర్స్ వస్తున్న సమయంలో త్రిష – విజయ్ ఇద్దరు కలిసి ఇటీవల ఒక పెళ్లి వేడుకలు మళ్లీ జంటగా కనిపించి రూమర్లకు మరింత ఆజ్యం పోశారు.అలా ఈ మధ్య వ్యక్తిగతంగా మరిన్ని విమర్శలు ఎదుర్కొంటుంది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికి అయితే అనవసరపు మాటలను పట్టించుకోవడం అంటే సమయాన్ని వృధా చేసినట్టే అని త్రిష భావించినట్టు ఉంది. అందుకే కాబోలు ఇలా తన పని తాను చేసుకుంటూ మరింత సంతోషంగా గడుపుతోంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు

పట్టుచీరలో సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న త్రిష..

ఇకపోతే ఎన్ని విమర్శలు వచ్చినా తనకేమీ పట్టనట్టు సోషల్ మీడియాలో బిజీగా మారిపోయింది. అందులో భాగంగానే ట్రెడిషనల్ లుక్ లో కనిపించి అభిమానుల హృదయాలు దోచుకుంది ఒక జ్యువెలరీ సంస్థ ప్రమోషన్ లో భాగంగా అందమైన జ్యువెలరీని ధరించి పట్టుచీరలో సాంప్రదాయంగా మరింత మెరిసిపోయింది ఈ చెన్నై చిన్నది. కాటుక కళ్ళతో మైమరిపిస్తూ త్రిష తాజాగా షేర్ చేసిన ఈ ఇన్స్టాగ్రామ్ ఫోటోలు మరింత వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతూ 40 దాటినా అందానికి కొదవలేదు అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ఇక్కడ విశేషమేమిటంటే.. ముఖ్యంగా వ్యక్తిగతంగా ఎన్ని ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంటున్నప్పటికీ తాజాగా షేర్ చేసిన ఫోటోలలో త్రిష చాలా సంతోషంగా కనిపించడంతో నిటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**మిస్ బ్యూటిఫుల్ స్మైల్ నుంచి స్టార్ హీరోయిన్ గా..**

త్రిష కెరియర్ విషయానికి వస్తే.. ప్రశాంత్ – సిమ్రాన్ కాంబినేషన్లో వచ్చిన జోడి సినిమాలో సిమ్రాన్ స్నేహితురాలి పాత్రలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్ర ద్వారా కెరియర్ మొదలుపెట్టిన త్రిష.. తెలుగులో తొలిసారి ప్రభాస్ హీరోగా వచ్చిన వర్షం సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో, నటనతో మెప్పించిన త్రిష.. ఆ తర్వాత ఎన్నో చిత్రాలలో నటించి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది . ఇండస్ట్రీలోకి రాకముందు అందాల పోటీలలో కూడా పాల్గొన్న ఈమె మిస్ చెన్నైగా ఎంపిక అయింది. ఆ తర్వాత మిస్ ఇండియా అందాల పోటీలలో కూడా పాల్గొనింది. పైగా మిస్ బ్యూటిఫుల్ స్మైల్ గా కిరీటాన్ని సొంతం చేసుకుంది త్రిష.








# బిన్నీ, ద్రావిడ్, మిథాలీలకు సికె నాయుడు లైఫ్‌టైమ్ అవార్డు

**- అరంగేట్రం ఉత్తమ ప్లేయర్‌గా శ్రీ చరణి -- శుభ్‌మన్‌కు పాలీ ఉమ్రిగర్-నేడు ఢిల్లీలో అవార్డుల ప్రదానం**

**ముంబయి:** భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ప్రతి ఏడాది ఉత్తమ క్రికెటర్లకు అందజేసే నమన్ అవార్డులను ప్రకటించింది. 2024-25 ఏడాదికి సికె నాయుడు జీవిత సాఫల్య అవార్డుతో పాటు ఇతర అవార్డులకు ఎంపికైన ఆటగాళ్ల తుది జాబితాను శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్, బిసిసిఐ మాజీ అధ్యక్షుడు రోజర్ బిన్నీతోపాటు మహిళా జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌లకు సికె నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసింది. ఇక శుభ్‌మన్ గిల్‌కు పాలీ ఉమ్రిగర్ అవార్డును, శ్రీ చరణి, హర్షిత్ రాణాలకు అరంగేట్రం ఉత్తమ క్రికెటర్లుగా ఎంపిక చేసింది. ఆదివారం న్యూఢిల్లీలో జరిగే బిసిసిఐ కార్యక్రమంలో అవార్డుల ప్రదానం జరగనుంది. రోజర్ బిన్నీ 1983 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. అలాగే, అతని కోచింగ్‌లో 2000లో అండర్-19 జట్టు వరల్డ్ కప్ గెలిచింది. ఆ తర్వాత 2012-16 వరకు జాతీయ సెలెక్టర్‌గా, 2022 నుంచి 2025 వరకు బిసిసిఐ అధ్యక్షుని ఉన్నారు. 'ది వాల్'గా గుర్తింపు పొందిన రాహుల్ ద్రవిడ్ అంతర్జాతీయ క్రికెట్‌లో 24,000 పరుగులు చేశాడు. బిసిసిఐ నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సిఎ) హెడ్‌గా యువ క్రికెటర్లను తయారు చేశాడు. ప్రస్తుతం భారత జట్టు మూడు ఫార్మాట్లలో వేర్వేరు టీమ్‌లతో ఆడే సామర్థ్యం కలిగి ఉందంటే ఒకరకంగా ద్రవిడే కారణం. అలాగే, ద్రవిడ్ 2021-24 వరకు టీమిండియా హెడ్ కోచ్‌గా ఉండగా.. అతని హయాంలోనే భారత జట్టు 17 ఏళ్ల తర్వాత టి20 ప్రపంచ కప్ కైవసం చేసుకుంది. ఇక, హైదరా బాద్‌కు చెందిన మిథాలీ రాజ్ భారత మహిళా క్రికెట్ కు గుర్తింపు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించా రు. సుదీర్ఘ కాలం జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె దాదాపు 18ఏళ్ల పాటు భారత మహిళాజట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. వన్డేల్లో 7,805 పరుగులు చేసిన తొలి రికార్డు ఆమె పేరిటే ఉంది. ఆమె కెప్టెన్సీలో భారత జట్టు రెండుసార్లు వన్డే ప్రపంచకప్ కప్ ఫైనల్స్‌కు చేరింది.

**అరంగేట్రంలోనే సత్తాచాటిన శ్రీ చరణి**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎడమచేతి వాటం స్పిన్నర్ శ్రీ చరణి గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. అద్భుత ప్రదర్శన ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌కు భారతజట్టులో చోటు సంపాదించింది. అలాగే భారత జట్టు ప్రపంచకప్ గెలవడంలో శ్రీ చరిణి పాత్రను మరువలేం. 9 మ్యాచుల్లో 14 వికెట్లు తీసి తనవంతు పాత్రను దిగ్విజయంగా పూర్తి చేసింది. అలాగే ద్వైపాక్షిక సిరీస్‌ల్లోనూ మెరిసింది. దీంతో శ్రీ చరణి బిసిసిఐ అరంగేట్రం ఉత్తమ మహిళా క్రీడాకారిణి అవార్డుకు ఎంపికైంది. పురుషుల విభాగంలో పేసర్ హర్షిత్ రాణా ఈ అవార్డుకు ఎంపికయ్యాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆల్‌రౌండర్లకు ఇచ్చే లాలా అమర్‌నాథ్ అవార్డు ఆయుశ్ మాత్రే(పరిమిత ఓవర్లు), హర్ష్ దూబె(రంజీ ట్రోఫీ) గెలిచారు. పురుషుల, మహిళల విభాగాల్లో కలిపి ముంబయి జట్టు నాలుగు టైటిల్స్ గెలవగా.. ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు బిసిసిఐ అవార్డు వరించింది.

**2024-25కు బిసిసిఐ అవార్డులకు ఎంపికైన క్రికెటర్లు..**

పాలీఉమ్రిగర్ అవార్డు : శుభ్‌మన్ గిల్
ఉత్తమ మహిళా క్రికెటర్ : స్మృతి మంధాన
అరంగేట్రం ఉత్తమ క్రికెటర్ : హర్షిత్ రాణా
అరంగేట్రం ఉత్తమ మహిళా క్రికెటర్ : శ్రీ చరణి
వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్: స్మృతి మంధాన
వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన మహిళా బౌలర్ : దీప్తి శర్మ
ఉత్తమ అంపైర్ : ఉల్హాస్ గంధే
క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు : ముంబయి

# లాంగ్‌జంప్‌లో సత్యానందన్ రికార్డు స్వర్ణం

**- ఎన్‌సిఎఎ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్**



**ఆర్కెన్సా(అమెరికా):** ఎన్‌సిఎఎ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ అథ్లెట్ లోకేశ్ సత్యానంథన్ లాంగ్‌జంప్‌లో స్వర్ణ పతకంతో మెరిసాడు. శుక్రవారం రాత్రి జరిగిన ఇండోర్ లాంగ్‌జంప్ ఫైనల్లో లోకేశ్ 8.21మీ. దూకి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. టార్లెటన్ స్టేట్ యూనివర్శిటీలో చదువుతున్న లోకేశ్‌కు ఇదే తొలి ఇండోర్ లాంగ్‌జంప్ పతకం. ఈ క్రమంలోనే 26ఏళ్ల లోకేశ్ పర్సనల్ బెస్ట్ 8.16మీ. అధిగమించాడు. ఇక అవుట్‌డోర్ లాంగ్‌జంప్‌లో ఆల్‌టైమ్ బెస్ట్ భారత అథ్లెట్లలో జెస్విన్ ఆల్డ్రిన్(8.42మీ.) ప్రథమస్థానంలో ఉండగా.. మురళీ శ్రీశంకరన్(8.41మీ.) రెండో స్థానంతో ఉన్నారు. వీరి తర్వాత మూడో స్థానంలో లోకేశ్ సత్యానందన్ నిలిచాడు. ఇక యూనివర్శిటీ ఆఫ్ సథరన్‌కు చెందిన డి-ఆంద్రీ వార్డ్(8.20మీ.), కాన్సస్ యూనివర్శిటీస్‌కి చెందిన తఫజ్వా చికుంబా(8.15మీ.) రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణంలో నిర్వహించిన పవిత్ర ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఌ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణంలో సమయం గడిపారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసం అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షించారు. సామాజిక ఐక్యత, మత సామరస్యమే సమాజ అభివృద్ధికి బలం అని మంత్రి తెలిపారు.

# ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** స్థానిక మండలం కేంద్రంలో మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం ఊరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేయడం. జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగు పెడుతున్న జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు వీర మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు 150 మందితో పార్టీ ప్రారంభమై నేడు తెలుగు రాష్ట్రాల తో పాటు కర్ణాటక మహారాష్ట్ర కేరళ తమిళనాడు మరియు వివిధ రాష్ట్రాల్లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా అన్ని రాష్ట్రాల్లో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తున్న ఈ సమయంలో 13వ జనసేన పార్టీ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అలాగే ఇప్పుడు జరుగుతున్నటువంటి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ఉరవకొండ నియోజకవర్గం లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు సాధకులు అందరూ మరింత బాధ్యతగా తీసుకొని అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాల్సిందిగా కోరారు. ఈ 13వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్,జనసేన నాయకులు రాజేష్, రమేష్, మధు, మని కుమార్, అనిల్, బోగేష్, రమణ, తిలక్,శేఖర్, రఘు, అభి, ధనుంజయ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**గుత్తిలో...** గుత్తి పట్టణం రాయల్ సర్కిల్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణి దెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు.గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమ న్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వ ర్యంలో అల్పాహార వితరణతో పా టు పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురే ష్ అధ్యక్షతన ఘనంగా జెండా ఆవి ష్కరణ కార్యక్రమం వాసగిరి మణి కంఠ చేతుల మీదుగా జరిగిం ది.త్రై క్వాండోలో జాతీయ పతాకాలు సా ధించి పేద పిల్లలకు ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్న శ్రీ సాయి తేజకి జనసేన పార్టీ ఆధ్వర్యంలో



ఘనస త్కారం.చేయడం జరిగింది.ఈ సం దర్భంగా వాసగిరి మణికంఠ మాట్లా డుతూ పేదవాడి ఆకలి మంటల్లో నుండి ఉద్భవించిన పార్టీ జనసేన పార్టీ అని జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ సామాజిక బాధ్యత తో స్వాతంత్ర సమర యోధుల స్ఫూ ర్తితో పార్టీని స్థాపించి 2024 ఎలక్ష న్లలో ప్రజల కోసం తనను తాను త గ్గించుకొని 100% స్ట్రైక్ రేట్ తో హె చ్చింపబడ్డ ఏకైక నాయ కుడని పవ న్ కళ్యాణ్ అని కొనియాడారు నిజా యితీ నాయకుడి వెంట నడవడం చాలా గర్వంగా ఉందని అంతేకాక పంచాయతీరాజ్ శాఖకే వన్నె తెచ్చి గ్రామాల్ని అభివృద్ధి పరచడం ఆయ నకే సాధ్యమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మరి యు గుత్తి పట్టణ,మండల జనసేన నాయకులుమరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవన్ కుమార్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం....!

- ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం కో ఆపరేటివ్ ఉద్యోగి పవన్ కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఇటీవల ఏపీ జెఎసి అమరావతి నాలుగో మహాసభకు వెళుతున్న సమయంలో





ఆకస్మికంగా గుండె పోటుతో కోపరేటివ్ ఉద్యోగి పవన్ కుమార్ మరణించిన విషయం తెలిసిందే.... కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారి కుటుంబాల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలలో భాగంగా పవన్ కుమార్ భార్య ప్రత్యూషకు కారుణ్య నియామకం కేవలం 22 రోజుల్లోపు అందించేలా చర్యలు తీసుకున్నా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం నాడు పి.పవన్ కుమార్ నివాసానికి వెళ్లి అధికారులు, సిబ్బంది. ఈ సందర్భంగా పవన్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఏపీ జెఎసి అమరావతి సభ్యులు అందించిన సహాయం పట్ల పవన్ కుమార్ భార్య ప్రత్యూష కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెఎసి చైర్మన్ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్. ఎన్ దివాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గుత్తి కోట ఉత్సవాలు..

- రాబోయే రోజుల్లో పర్యాటక స్థలంగా గుత్తి కోటను అభివృద్ధి చేస్తాం
- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం
- గుత్తి కోట విశిష్టతను, సంప్రదాయాలను, వారసత్వంను భావితరాలకు తెలియజేయాలి
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- గొప్ప చరిత్ర కలిగిన గుత్తి కోట గురించి అందరికీ తెలపాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- ఘనంగా జనసేన పార్టీ 13వ వార్షికోత్సవం



**కర్నూల్ – సూర్య వాస్తవం:** జనసేన పార్టీ కర్నూలు జిల్లా కార్యాలయంలో శనివారం ఆ పార్టీ 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సామాజిక ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, “జనసేన పార్టీ ప్రజల సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ, సామాజిక న్యాయం, పారదర్శక పాలన, ప్రజాసేవ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తోంది. ప్రతి కార్యకర్త తన కృషితో పార్టీ అభివృద్ధికి మద్దతు ఇవ్వాలి. ఈ 13వ వార్షికోత్సవం మనం సాధించిన కృషికి గుర్తుగా నిలుస్తుంది” అని తెలిపారు. జిల్లా పర్యాటకశాఖ ఆధ్వ ర్యంలో గుత్తి కోట ఉత్సవాలు – 2026 ఘనంగా మొదల య్యాయి. శనివారం సాయం త్రం గుత్తి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో గుత్తి కోట ఉ త్సవాలను గుంతకల్లు ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ క లెక్టర్ సచిన్ రహర్,రాష్ట్ర కా ర్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెం కటశివుడు యాదవ్,వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెం ట్ ఛైర్మన్ స్వప్న,తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్ర మం ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో గుత్తి మున్సిపల్ చై ర్మన్ వన్నూర్ బి,తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభా కర్ రెడ్డి,గుత్తి మున్సిపల్ వైస్ చైర్మన్ బిందు వరలక్ష్మి,మా ర్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్ర తాప్,21 వ వార్డు కౌన్సిలర్ వాల్మీకి శివప్రసాద్,డిఆర్ఓ ఏ.మలోల,యాదవ్ కార్పొరే షన్ డైరక్టర్ మస్తాన్ యాదవ్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గుంతకల్లు అసెంబ్లీ నియోజక వర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మన గుత్తి కోట ఉత్సవా లు 2026 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 50 లక్షల రూపాయల నిధులను కేటాయిం చిందని, ఇందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాబో యే రోజుల్లో పర్యాటక స్థలంగా గుత్తి కోటను అభివృద్ధి చేస్తా మన్నారు.గుత్తి కోట సుమారు 1300 సం.ల చరిత్ర కలిగినద ని అన్నారు.గుత్తి కోట అభివృ ద్ధి, సంరక్షణకు కట్టుబడి ఉ న్నామని,కలెక్టర్, ఎంపీ తమ పూర్తి సహకారం అందిస్తున్నా రని అన్నారు.కసాపురం నెట్టి కంటి ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా మని,ఇంత గొప్ప చరిత్ర కలిగి న ఆలయం,గుత్తి కోట మన నియోజకవర్గంలో ఉండడం ఎంతో గర్వకారణం అని తెలి పారు.ఈ ఆహ్లాదకర సాయం త్రం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొ నడం సంతోషంగా ఉందని తెలిపారు. కర్ణాటక హంపీ ఉత్సవాలు ఎలా జరుగుతు న్నాయో అలా గుత్తి కోట ఉ త్సవాలు జరిగేలా చూస్తామ న్నారు.కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వా ల సహకారంతో రాబోయే రో జుల్లో టూరిజం స్థలంగా అభి వృద్ధి చేస్తామన్నారు.గుత్తి కోటకు 4 కోట్లతో బిటి రోడ్డు వేయిస్తామని సీఎం తెలిపార న్నారు. నియో జకవర్గ అభివృ ద్ధికి కృషి చేస్తామన్నారు. అం దరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబి కా లక్ష్మీ నారాయణ మాట్లాడు తూ...గుత్తి కోట విశిష్టతను, సంప్రదాయాలను,వారసత్వం ను భావితరాలకు తెలియజే యాలన్నారు.గుత్తి చరిత్రలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వ హించుకోవడానికి సహకరించి న సీఎం చంద్రబాబుకు కృతజ్ఞ తలు తెలిపారు.గుత్తి కోటను విజయనగర, మరాఠా వీరు లు,బ్రిటిష్ వారు,తదితరులు పరిపాలన చేశారన్నారు.గుత్తి కోటను సంరక్షించాలన్నారు. భవిష్యత్తులో ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిం చాలన్నారు.గుత్తి కోట గురించి ప్రతి విద్యార్థికి పాఠంలా తెల పాలన్నారు.పార్లమెంట్ లో కూడా మాట్లాడి 60 కోట్లతో ఇక్కడ అభివృద్ధి పనులు చే యాలని కోరామన్నారు. సీఎం టూరిజం సర్క్యూట్ లు ఏర్పా టు చేస్తున్నారన్నారు. గుత్తి కోట వెనుక బాగాన ఒక మార్గా న్ని నిర్మించేలా చూస్తున్నామన్నారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ గొ ప్ప చరిత్ర గలిగిన గుత్తి కోట అని,విజయనగర సామ్రా జ్యం వారు పాలించిన ప్రాంతం అని తెలిపారు. లేపాక్షి ఉత్సవాలు, విజయవాడలో ఆవకాయ కా ర్యక్రమం వంటి కార్యక్రమాలు ఎంతో గొప్పగా నిర్వహించడం జరిగింద న్నారు. ఈ కార్యక్ర మం ఏర్పాట్లపై జిల్లా యంత్రాం గం గత కొన్ని రోజుల నుండి నిమగ్నమై గొప్పగా నిర్వహిం చడానికి ఘనంగా నిర్వహణ కు కృషి చేస్తున్నారన్నారు. గుత్తి కోట ఉత్సవాలు 2026 కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ అధికారికంగా ఈనెల 14 మరియు 15 తేదీలలో నిర్వ హించుకోవడం ఎంతో సంతో షంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జెసి సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ గుత్తి కో ట ఎంతో ప్రాచుర్యం ప్రాము ఖ్యత కలిగిన ప్రాంతం అని, సదరు గుత్తి కోట ఉత్సవాలు 2026 కార్యక్రమాలు నేడు మ నం ఎంతో ఘనంగా ప్రారంభిం చుకున్నామనన్నారు.పలు కా ర్యక్రమాలు రేపు కూడా నిర్వ హణ ఉంటుందని,ఉదయం హెరిటేజ్ వాక్ పెద్ద ఎత్తున ఉం టుందని పేర్కొన్నారు.ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ గుత్తి కోట ఉత్స వాలు సీఎంని ఒప్పించి నిధుల ను తీసుకొచ్చి నిర్వహించడం పట్ల ఎంపీ,ఎమ్మెల్యే,జిల్లా కలె క్టర్, తదితరులకు కృతజ్ఞత లు తెలిపారు.గుత్తి కోటను మరింత అభివృద్ధి చేయాల న్నారు.ముందుగా జిల్లా రెవె న్యూ అధికారి ఏ.మలోల ‘భలే మంచి రోజు.. పసందైన రోజు’ అంటూ పాట పాడి ఉత్సహప రిచారు. గుత్తి కోట ఉత్సవాల్లో భాగం గా వ్యవసాయ శాఖ ఉద్యాన, డ్వామా,డిఆర్డీఎ,వైద్య ఆరో గ్య శాఖ,చేనేత, ఏపీఎంఐపీ, దేవాదాయ, పట్టు పరిశ్రమ, ఐసిడిఎస్, రూట్ సెట్, మన మిత్ర, మెప్మా, అగ్నిమాపక విపత్తు, టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ తాడిపత్రి,తది తర శాఖల ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన స్టాల్స్ ను ఎంత గానో ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధు లను జిల్లా కలెక్టర్,తదితరు లు ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్, జెసి,తదితరుల ను ఎమ్మెల్యే, ఎంపీలు సన్మా నించారు. – ఇందులో భాగంగా లాస్య కూచిపూడి కళాక్షేత్రం, గురు టివి.గంగాధరం వారి గణేష్ వందనం, లాస్య కూచిపూడి కళాక్షేత్రం వారి అమరావతి థీమ్ సాంగ్, అనంతపురం ట్రిల్లిస్ స్కూల్ వారి కోలాటం, లాస్య కూచిపూడి కళాక్షేత్రం వారి శివతాండవం, టూరిజం ఏవి, మెగా మ్యూజికల్ ఈవెం ట్ – లైవ్ ఆర్కెస్ట్రా – కొప్పుల ప్రవీణ్, సాహితీ అడప ఌ స్థానిక కళాకారులు, తదితర కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎస్బి.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ఐ.అం డ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, డిఆర్డీఏ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధి కారి రవి, జడ్పి సిఈఓ శివ శంకర్, జిల్లా హార్టికల్చర్ అధి కారి ఉమాదేవి, గుత్తి కోట సం రక్షణ సమితి అధ్యక్షుడు విజ యభాస్కర్ చౌదరి, మున్సిప ల్ కమిషనర్ జబ్బర్ మియా, డిఎస్డిఓ మంజుల, ఆర్కియా లజీ ఎడి స్వామినాయక్, మై నర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనా థరెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, పుణ్యవతి, ఉషారాణి, రమా దేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేటి పర్యటన వివరాలు



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని శనివారం పర్యటనలో భాగంగా రాయ చోటిలో కార్యక్రమాల వివరాలు మధ్యా హ్నం 02:00 గంటలకు రాయ చోటి మండలం యండపల్లి గ్రామం నందలి శ్రీ శ్రీ శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం నూతన శిలా ధ్వజ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 04:00 గంటలకు రాయచోటి మండలం, మాధ వరం గ్రామం మూలపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ముడి రఘుపతి నాయుడు ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు రాయచోటి మండలం చెన్నమ్మక్క పల్లి గ్రామం రాజుల కాలనీలోని మస్జిద్-ఏ- సఫురా మసీదు నందు జరిగే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మంత్రివర్యులు క్యాంప్ కార్యాలయం నందు ప్రజలకు అందుబాటులో ఉంటారు

# లోక్ అదాలత్ కోసం కోర్టుకు వచ్చిన వారికి ఉచిత భోజన పొట్లాల పంపిణీ

**- చాగనం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం**

**- అవసరమైన వారికి అండగా నిలిచిన నిర్వాహకులు**



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** సమాజ సేవా కార్యక్రమాలలో ముందుండే చాగనం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాయుడుపేట కోర్టుకు లోక్ అదాలత్ కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన ప్రజలకు ఉచితంగా భోజన పొట్లాలు పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలానికి చెందిన ఈ ట్రస్ట్ సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. లోక్ అదాలత్ కార్యక్రమం కోసం వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు నాయుడుపేట కోర్టుకు తరలివచ్చారు. ఉదయం నుంచి కోర్టు పరిసరాల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో, అక్కడికి వచ్చిన ప్రజలు భోజనం విషయంలో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ట్రస్ట్ సభ్యులు ముందుకొచ్చి భోజన పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన చోట సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలకు ఇలాంటి సందర్భాల్లో అండగా నిలవడం తమ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు. భోజన పొట్లాల పంపిణీ కార్యక్రమంలో కోర్టుకు వచ్చిన పేదలు, వృద్ధులు, మహిళలు సహా అనేక మంది లబ్ధి పొందారు. ట్రస్ట్ సభ్యుల సేవా భావాన్ని పలువురు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకారాన్ని పెంపొందిస్తాయని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సేవా కార్యకర్తలు పాల్గొని వచ్చిన ప్రజలకు భోజన పొట్లాలను అందజేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

# ఖాద్రీశుడి నిత్య అన్నదాన పథకానికి 5,00,116 విరాళం

**- దాతలకు ప్రత్యేక దర్శనం చేయించిన డిప్యూటీ కమిషనర్**

**కదిరి - సూర్య వాస్తవం:** : ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నిత్యానందనానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు విరాళాన్ని ఇచ్చారు. కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా మాలూరు తాలూకా చిక్కనాయకనహల్లి కి చెందిన హెడ్మాస్టర్ రమేష్ ఆయన సతీమణి ధనలక్ష్మి కుమారుడు జానకిరామ్ శనివారం ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి కి శ్రీస్వామి వారి నిత్య అన్నదాన పథకమునకు రూ.5,00,116/- రూపాయలు విరాళముగా నగదు రూపంలో అందజేశారు.దాతలను ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి అభినందిస్తూ దాతలకు శ్రీస్వామి అమ్మవార్ల ఆలయములలో ప్రత్యేక పూజలు చేయించి శ్రీస్వామి వారి చిత్ర పటము, శేషవస్త్రము, ప్రసాదము ఇచ్చి ఆలయ మర్యాదలతో గౌరవించారు.



# స్వర్ణముఖి నదిని కాపాడేందుకు వైసీపీ పోరాటం

- మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య
- అక్రమ ఇసుక తవ్వకాలపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆగ్రహం
- రైతులతో కలిసి యంత్రాలను అడ్డుకున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు
- ప్రకృతి సంపదను కాపాడటానికి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామ పరిధిలోని స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, రైతులు కలిసి శనివారం స్వర్ణముఖి నది వద్దకు వెళ్లి అక్రమంగా ఇసుక లోడింగ్ చేస్తున్న యంత్రాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంజీవయ్య విలేకరులతో మాట్లాడుతూ, డీషిల్టింగ్ పేరుతో భారీ యంత్రాలు ఉపయోగించి టిప్పర్ల ద్వారా ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తూ కోట్లాది రూపాయల అక్రమ దందా జరుగుతోందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నదిలో 20 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరిపి స్వర్ణముఖి నదిని పెద్ద పెద్ద అగాదాలుగా మార్చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రకృతి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, స్థానిక ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు వెంటనే స్వర్ణముఖి నది వద్దకు వచ్చి పరిస్థితిని పరిశీలించి అక్రమ తవ్వకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, స్వర్ణముఖి నదిలో




జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు దారుణమని తీవ్రంగా మండిపడ్డారు. భారీ యంత్రాలతో నదిని తవ్వి ఇసుకను లారీలు, టిప్పర్లలో లోడ్లు చేసి చెన్నై, బెంగళూరు వంటి నగరాలకు తరలించి అమ్ముకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ప్రకృతి సంపదను దోచుకుంటూ కొందరు నాయకులు తమ జేబులు నింపుకుంటున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇలా నిర్బంధం లేకుండా తవ్వకాలు జరపడంతో స్వర్ణముఖి నది మొత్తం గుంతలమయంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నదిని రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు మాత్రం జరుగుతున్న దోపిడీని పట్టించుకోకుండా మౌనంగా ఉండటం బాధాకరమని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాను పూర్తిగా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల జెడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా మాట్లాడుతూ, పచ్చని గ్రామాలను ఎడారులుగా మార్చే విధంగా భారీ హిటాచీలు, టిప్పర్లతో నదిలో తవ్వకాలు జరిపి ప్రకృతి సంపదను పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కొంతమంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకుంటున్నారని ఆమె మండిపడ్డారు. రైతుల సమస్యల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రకృతి సంపదను కాపాడటానికి అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వైఎస్ఆర్‌సీపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడం బాధాకరమని నాయకులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్వర్ణముఖి నదిని రక్షించేందుకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని, అక్రమ ఇసుక దందాను పూర్తిగా అరికట్టే వరకు తమ ఉద్యమం ఆగదని వైఎస్ఆర్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు.

# జనసేన బలోపేతానికి కృషి చేస్తాం : ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట- సూర్య వాస్తవం:** జనసేన పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని ఆ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయుడుపేటలోని సూళ్లూరు పేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉయ్యాల ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ జెండాను ఉయ్యాల ప్రవీణ్ ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పార్టీ స్థాపన నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రయాణాన్ని స్మరించుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం పార్టీని స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన శ్రేణులందరికీ శు




భాకాంక్షలు తెలిపారు. ఎన్నో అవమానాలు, కష్టాలు, ఓటములను ఎదుర్కొంటూ పవన్ కళ్యాణ్ పార్టీని నిలబెట్టి నేడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా నిలిపారని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన రోజు నుంచి ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసిన జనసైనికులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సూళ్లూరుపేట నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన కర్తవ్యం అని అన్నారు. పార్టీ అధ్యక్షుడు తీసుకునే ప్రతి నిర్ణయాన్ని జనసేన శ్రేణులంతా గౌరవించి పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ విలువలు, సిద్ధాంతాలకు ఎవరూ భంగం కలిగించకుండా ముందుకు సాగాలని జనసైనికులకు సూచించారు. కార్యక్రమం అనంతరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు రోహిణి, సల్మా, రేణుక, హేమతో పాటు జనసేన నాయకులు అట్ల కృష్ణారావు, గిండి సతీష్, మల్లం విజయ్, కామిరెడ్డి కేశవరెడ్డి, సుబ్బరాజు, నారే భాస్కర్, బొల్లకాయల కిరణ్, బొచ్చు బాలుశెట్టి, శేఖర్, శశిధర్, సుమతిరావు, తాళ్లరెడ్డి శ్రీనివాస్, శోభన్ బాబు, బాను ప్రకాష్, తీపలపూడి రమణ, కుంపటి శ్రీను, వల్లూరి కిరణ్, ఓబ్బు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యం

- మేనకూరు హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ సభ్యుడు
- మెనూ తప్పకుండా అమలు చేయాలి
- పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఎస్సీ కమిషన్ సభ్యుడు
- డా. శ్రీపతి బాబు పిలుపు



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని మేనకూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు శనివారం తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డెన్‌తో మాట్లాడిన ఆయన విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూను తప్ప కుండా అమలు చేయాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని వార్డెన్‌కు సూచిం చారు. అలాగే హాస్టల్ గదులు పరిశుభ్రంగా ఉంచాలని, బాత్రూంలు మరియు పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రపరచి శుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడిన డాక్టర్ శ్రీపతి బాబు రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని కష్టపడి చదవాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురాగలరని తెలిపారు. కృషి, క్రమశిక్షణ ఉంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి ప్రవర్తన అలవరచుకుంటే సమాజంలో గౌరవం, ప్రతిష్టలు పెరుగుతాయని తెలిపారు. ఈ తనిఖీ సందర్భంగా హాస్టల్‌లో ఉన్న సౌకర్యాలు, విద్యార్థుల సమస్యలపై ఆయన అధికారులు, వార్డెన్‌తో చర్చించి అవసరమైన సూచనలు చేశారు.